# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ శనివారం, 30 - ఆగష్టు - 2025 సంపుటి : 16 సంచిక : 31 పేజీలు 08 వెల : 6/-


## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో

# ఎన్‌డిఏ కూటమికి క్రాస్ ఓటింగ్ గుబులు

- ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక ఎన్‌డిఏ కూటమిలో మౌన తిరుగుబాటుకు దారి తీయవచ్చు?
- భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికైన ప్రజాప్రతినిధులు తమ విచక్షణతో ఓటు వేసే హక్కుంది
- పార్లమెంట్లో ఎన్‌డిఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు బిల్లులు ఈడి, సిబిఐ, ఐటి సంస్థలకు శక్తిని పెంచే బిల్లులు వారి అభ్యర్థికి నష్టం కలిగించే అవకాశం?
- ఉపరాష్ట్రపతి ఎన్నిక సీక్రెట్ బ్యాలెట్ పేపర్‌తో జరుగును
- ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి గెలుపు తథ్యం
- భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి



మహారాష్ట్ర ఇండియా కూటమి నాయకులతో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త ప్రతినిధితో ఎంపీ చామల మాట్లాడుతూ

**టైమ్స్ ఆఫ్ వార్త – ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయ్**
దేశ రాజకీయాలలో శాశ్వత శత్రువులు కానీ, శాశ్విత మిత్రులు ఉండారు అనేది నగ్న సత్యం.., కేవలం శాశ్వతమైన ప్రయోజనాలు మాత్రమే రాజకీయ నాయకుల్లో ఉంటాఈ. ఈ నేపథ్యంలో జరగబోవు ఉపరాష్ట్రపతి ఎన్నికల అనంతరం భారతదేశ రాజకీయ సమీకరణాలు మారిపోతాయని, ఇండియా కూటమి ప్రతిపాదించిన అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలుపు ఖాయమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్‌రెడ్డి ఆశాభావం వ్యక్తపరిచారు. సెప్టెంబర్ 9న జరగబోవు ఉపరాష్ట్రపతి ఎన్నికల ప్రచారంలో భాగంగా మహారాష్ట్ర కాంగ్రెస్ పిసిసి అధ్యక్షులు హర్షవర్ధన్, ముంబె కాంగ్రెస్ అధ్యక్షులు వర్షా గైక్వాడ్, రాజ్యసభ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నజీర్ హుస్సేన్‌లతో, మహారాష్ట్రలోని ఇండియా కూటమి అగ్ర నాయకులతో మర్యాదపూర్వకంగా శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో శివసేన అధ్యక్షులు ఉద్ధవవ్ థాక్రే, ఎన్‌సిపి అధినేత శరత్ పవార్, ఇతర ఇండియా కూటమి అగ్ర నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన టైమ్స్ ఆఫ్ వార్త ప్రత్యేక ప్రతినిధితో ఎంపీ చామల కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. భారతదేశం ప్రమాదంలో పడ్డ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం, ఆవశ్యకత ఇండియా కూటమి నాయకులకు ఉందని చామల అన్నారు. అందుకోసం ఇండియా కూటమి నాయకులు ఐక్యత చాటుకోని, రాజకీయాలకు ఆతీతంగా తమ కూటమి సంయుక్తంగా ప్రతిపాదించిన మాజీ సుప్రీంకోర్టు జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిని భారత ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రతిపాదించడం జరిగిందని, అందుకుగాను తమ అభ్యర్థిని గెలిపించుకునేందుకు తాము కులాంకు శంగా చర్చించినట్లు చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఇటివల పార్లమెంట్లో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ సంబంధించిన వివాదాస్పదమైన బిల్లులు రాజ్యాంగ సంస్థలన ఈడి, సిబిఐ, ఐటీ వంటి సంస్థలకు శక్తిని పెంచే బిల్లులు పార్లమెంట్ సభ్యుల స్వేచ్ఛను పరిమితం చేసే బిల్లులుగా ఎన్డీఏ పక్షం లోలోన భావిస్తున్న తరుణాన, ఇండియా కూటమిలోని రాజకీయ పక్షాలలో ఒకవైపు భయం, మరోవైపు అసంతృప్తిని రేకిస్తుందని ఆయన అభిప్రాయ పడ్డారు. భావోద్వేగాలతో, రహస్య బ్యాలెట్ పేపర్ ద్వారా జరిగే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ప్రతిపాదించిన ఉపరాష్ట్రపతి అభ్యర్థికి పరోక్షంగా నష్టం కలిగించే అవకాశం నెలకొన్న దని, వారిలో నెలకొన్న అసంతృప్తిని

మిగతా 8లో..



# నేటి నుంచి అసెంబ్లీ

### ఉదయం 10.30 గంటలకు ప్రారంభం

### మధ్యాహ్నం క్యాబినెట్ భేటీ

**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**
రాష్ట్ర అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 10.30 గంటలకు శాసనసభ, మండలి కొలువు దీరను న్నాయి. ఇటీవల మరణించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు శాసనసభ సంతాపం ప్రకటించనుంది. ఆయనకు నివాళులర్పిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, బీఆర్‌ఎస్ సభ్యులు ప్రసంగిస్తారు. అనంతరం సభ వాయిదా పడనుంది. ఆ తర్వాత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతన సభా వ్యవహారాల కమిటీ (బీఏసీ) సమావేశమై అసెంబ్లీని ఎన్ని రోజులు నడపాలనే విషయమై చర్చించి, ఒక నిర్ణయానికి వస్తుంది. సమావేశాలను నాలుగైదు రోజులపాటు నిర్వహించే అవకాశముందని అధికార పార్టీ వర్గాలు చెబుతున్నాయి. శాసనసభా సమావేశాల్లో కాళేశ్వరం కమిషన్ రిపోర్టును ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. సభలోని ఎమ్మెల్యేలందరికీ ఆ నివేదిక కాపీలను అందజేయనున్నారు. మండలిలో ఎమ్మెల్సీలకు కూడా ఆ కాపీలను అందజేస్తారు. మరోవైపు శనివారం మధ్యాహ్నం రెండున్నర గంటలకు అసెంబ్లీ కమిటీ హాల్‌లో రాష్ట్ర మంత్రివర్గం భేటీ కానుంది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లే ప్రధాన అజెండాగా క్యాబినెట్ భేటీ జరగనుంది. బీసీ రిజర్వేషన్లపై అధ్యయనం కోసం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం నివేదికపై కూడా క్యాబినెట్ చర్చించనుంది.

# విద్యాసంస్థల్లో ముఖం చూపాల్సిందే

- విద్యార్థులు, బోధనా సిబ్బందికి ఫేషియల్ రికగ్నైజేషన్ అమలు
- స్కూళ్లు, కాలేజీలు, వృత్తి విద్యా కళాశాలలకూ వర్తింపు
- ఒకే విభాగం పరిధిలోకి విద్యాశాఖ నిర్మాణాలు
- గ్రీన్‌చానల్ ద్వారా మధ్యాహ్న భోజనం బిల్లులు
- ప్రతి విద్యాసంస్థలో క్రీడలకు ప్రాధాన్యం
- బోధనలో నాణ్యతా ప్రమాణాలను పెంచాలి: విద్యాశాఖ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**
పాఠశాలలు మొదలు విశ్వవిద్యాలయాల వరకు ప్రతి విద్యాసంస్థలోనూ మెరుగైన బోధన సాగాలనీ, విద్యా బోధనలో నాణ్యతా ప్రమాణాలు మరింత పెంచాలని ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, వృత్తి విద్యా కోర్సులు బోధించే కాలేజీల్లో విద్యార్థులు, బోధనా సిబ్బందికి ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ (ఎఫ్‌ఆర్‌ఎస్) తప్పనిసరి చేయాలన్నారు. ముఖ గుర్తింపుతో హాజరు శాతం మెరుగవడంతోపాటు వృత్తి విద్యా సంస్థల్లో లోటుపాట్లను అరికట్టవచ్చని అన్నారు. హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ)లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం విద్యాశాఖపై సమీక్ష నిర్వహించారు. విద్యాశాఖ పరిధిలో అదనపు గదులు, వంట గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీ గోడల నిర్మాణం వివిధ విభాగాలు చేపట్టడం సరికాదని సీఎం అభి ప్రాయపడ్డారు. ఈ నిర్మాణాల నాణ్యతా ప్రమాణాలు, వాటి పర్యవేక్షణ, నిధుల మంజూరు, జవాబుదా రీతనానికిగానూ ఒకే విభాగం కింద ఉండాలని సూచించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న విద్యా, సంక్షేమ వసతుల అభివృద్ధి సంస్థ (టీజీఈడబ్ల్యూఐడీసీ) కిందనే రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల నిర్మాణాలూ కొనసాగాలని సీఎం ఆదేశించారు. ఈ సంస్థకు అవసరమైన ఇంజినీరింగ్, ఇతర సిబ్బందిని ఇతర విభాగాల నుంచి వెంటనే డిప్యూటేషన్‌పై తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపును గ్రీన్‌చానల్ ద్వారా చేపట్టాలనీ, ఈ విషయంలో ఎటువంటి అలసత్వం చూపొద్దని సీఎం అన్నారు. రాష్ట్రంలోని మహిళా కళాశాలలు, బాలికల పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీ గోడల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. కంటైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. కంటైనర్లపైన సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్‌ను వినియోగించుకోవచ్చని కోరారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం సూచించారు. అవసరమైతే కాంట్రాక్ట్ పద్ధతిన వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులకు సంబంధించిన బిల్లులు తక్షణమే విడుదల చేయాలని సీఎం కోరారు. సంక్షేమ గురుకుల పాఠశాలల్లోని బాలికలకు వివిధ అంశాలపై కౌన్సిలింగ్ ఇచ్చేందుకు మహిళా కౌన్సిలర్లను నియమించాలని సూచించారు. విద్యారంగంపై పెడుతున్న ఖర్చును తాము ఖర్చుగా కాకుండా పెట్టుబడిగా చూస్తున్నామని చెప్పారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లతోపాటు విద్యారంగం అభివృద్ధికి తీసుకునే రుణాలను ఎఫ్‌ఆర్‌బీఎం పరిమితిలో లేకుండా చూడాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారని సీఎం వివరించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న వారిలో 90 శాతానికిపైగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలే ఉన్నారని చెప్పారు. ఈ విషయాన్ని నిర్ధారించేందుకు గత పదేండ్లలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివిన వారి వివరాలపై నివేదిక రూపొందించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి అజిత్‌రెడ్డి, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా మండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ సంచాలకులు ఈ నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.




# ఐదేళ్లపాటు పరిహారం

**న్యూఢిల్లీ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ సంస్కరణల వల్ల ఏటా రూ. 2 ల క్షల కోట్ల ఆదాయం నష్టపోయే అవకాశం ఉందని, అందువల్ల ప్రత్యామ్నాయంగా అన్ని రాష్ట్రాలకు ఐదేళ్లపాటు పరిహారం చెల్లించాలని ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు శు క్రవారం డిమాండ్ చేశాయి. పన్ను రేటు తగ్గింపు తర్వాత వ్యాపారాలు గిట్టుబాటు గా ఉండే విధంగా రక్షణ కల్పించడానికి ఓ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని 8 ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల మంత్రులు కోరారు. దీనివల్ల సామాన్యులకు కేంద్రం ఆశించిన ప్రయోజనాలు చేరతాయని పేర్కొన్నారు. తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, జారండ్, తమిళనాడు, కేరళ, పశ్చిమబెంగాల్, పంజాబ్ రాష్ట్రాల మం త్రులు ఈ మేరకు కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం పన్ను రేటు కొనసాగించడానికి ప్రతిపాదించిన 40 శాతం రేటుకు అదనంగా, విలాస వస్తువులపై అదనపు సుంకాలను విధించాలని ఈ రాష్ట్రాలు సూచించాయి. ఈ లెవీనుంచి వచ్చే ఆదాయాన్ని రాష్ట్రాల మధ్య పంపిణీ చేయాలని కూడా డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 3,4 తేదీలలో కేంద్ర ఆర్థిక మంత్రి అధ్యక్షతన,అన్ని రాష్ట్రాల మంత్రులతో కూడిన జీఎస్టీ కౌన్సిల్ ముందు ఈ రాష్ట్రాలు తమ ప్రతిపాదనలను సమర్పించనున్నారు. ప్రస్తుతం 5,12,18 , 24 శాతం–నాలుగు శ్లాబ్ ల వ్యవస్థను, జీఎస్టీని 5,18 శాతం లతో కూడిన రెండు అంచెల వ్యవస్థగా మార్చాలని, అదనంగా పరిహార సెస్సును విధించాలని కేంద్రప్రభుత్వం ప్రతిపాదించింది.కేంద్రం ప్రతిపాదన ప్రకారం, వస్తువులు సేవలను, వాటి నాణ్యత, ప్రమాణాలను బట్టి 5, 18 శాతం పన్ను విధిస్తారు. 40 శాతం స్లాబ్ ను కూడా కేంద్రం ప్రతిపాదిస్తోంది. ఈ స్లాబ్ కింద కొన్ని ఎంపిక చేసిన ప్రత్యేక ఉత్పత్తులు, అల్ట్రా– లగ్జరీ వస్తువులను చేర్చాలని నిర్ణయించారు. అయితే, ఈ రేటు కారణంగా వచ్చే ఆదాయ నష్టాన్ని కేంద్రం అంచనా వేయలేదు. 8 రాష్ట్రాల సమావేశం తర్వాత కర్ణాటక ఆర్థిక మంత్రి కృష్ణ బైరే గౌడ విలేకరులతో మాట్లాడారు. ప్రతి రాష్ట్రం ప్రస్తుత వస్తువులు, సేవల పన్ను(జీఎస్టీ) ఆదాయంలో 15– 20 శాతం నష్టపోతున్నదని అంచనా వేస్తున్నారని తెలిపారు. రేటు తగ్గింపు తర్వాత పన్ను ఆదాయం వృద్ధి పెరుగుతుందనే వాదనను ఆయన తిరస్కరించారు. 20 శాతం జీఎస్టీ ఆదాయం నష్టం వల్ల దేశవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక పరిస్థితి తీవ్రంగా అస్థిరం పాలవుతుందని బైరే గౌడ అన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
30-08-2025
2

## గణేష్ ఉత్సవాలలో వెల్లు విరిసిన మతసామరస్యం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ బస్టాండ్ లో గణేష్ యూత్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసినారు .ఏర్పాటు కార్యక్రమంలో హిందువులతోపాటు పలువురు ముస్లిం యువకులు విగ్రహం ఏర్పాట్లలో ముందంజలో ఉన్నారు. వేరే మతస్థులైనప్పటికీ దాతల దగ్గర ఆర్థిక సహాయం నుంచి వేదిక ఏర్పాట్లు కార్యక్రమాల నిర్వహణలో ముందుండి హిందు సోదరులతో కలిసి చక్కగా ఏర్పాట్లు చేస్తున్నారు. వీరి యొక్క ఐక్యతను గురించి పలువురు గ్రామస్తులు హిందూ, ముస్లిం భాయ్ భాయ్ అంటూ చలోక్తులు విసురు కుంటున్నారు. పులిహోరతో పాటు చక్కటి అల్పారాన్ని ఏర్పాటు చేస్తున్నారు. కార్యక్రమంలో హిందూ ,ముస్లిం యూత్ సభ్యులతో పాటు విగ్రహ దాత లడ్డు, లడ్డు దాతలు, టెంటు దాతలు ,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులు అంబటి శాంతయ్య ,టిఆర్ఎస్ నాయకులు వంకాయలపాటి సత్య నారాయణ ,రిపోర్టర్ జొన్నలగడ్డ మల్లేశ్వరి, బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ప్రాంతాల్లో ఉన్న పెద్దలు, నిర్వాహకులు అయినాల గోవిందరావు, బెంగళూరు బేకరీ ఎస్ ఏ రక్షిత్, మంద నిఖిలేష్, పేర బోయిన సతీష్ , ఎస్ కే నాగుల మేర, జొన్నలగడ్డ సందీప్ రెడ్డి,జొన్నలగడ్డ సాయి, కంచర్ల పూర్ణచంద్రరావు, బిళ్ళ కంటి గోపి, దుగ్యాల బసవయ్య , బిళ్ళ కంటి వంశీ, వినోద్ , కామిశెట్టి కోటి ,ఆళ్ల గోపి ,అన్నవరపు వెంకటేష్,మేకల నవీన్ ఎస్కే అన్వర్ ,గంధం వంశీ,పేర బోయిన మహేష్, వడ్డెబోయిన వీరబాబు, కందిమల్ల మహేష్,కాసాని బాల కుమార్, మంద జగన్, ఎస్కే మీద్ ,ఎస్.కె చిన్న మేర, ఎస్.కె అమీద్ , ఎస్.కె అకీమ్, రాజస్థాన్ జోగారావు,కార్యక్రమాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో ముమ్మరంగా సహాయక చర్యలు

**కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి**

**జల దిగ్బంధంలో చిక్కుకున్న గ్రామాల సందర్శన**

**అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం**

**ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ కారణంగా ముంపునకు గురైన వరి, సోయా, పత్తి, కంది పంటల పరిశీలన**

**5 లక్షల క్యూసెక్కుల పైచిలుకు వరద జలాలను దిగువ గోదావరిలోకి వదులుతున్నాం**

**దెబ్బతిన్న రోడ్లు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి పునరుద్ధరిస్తాం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల వరద తాకిడికి గురైన ప్రాంతాలలో సహాయక చర్యలను ముమ్మరం చేశామని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. శ్రీరాంసాగర్ బ్యాక్ వాటర్ కారణంగా జల దిగ్బంధంలో చిక్కుకున్న కొప్పర్గ – హంగర్గ, సాలూర %–% ఖాజాపూర్ గ్రామాలను కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. వరద తీవ్రతను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముంపునకు గురైన గ్రామాల ప్రజలను బోట్ లు, ట్రాక్టర్లు, జేసీబీల సహాయంతో పునరావాస శిబిరాలకు, సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్న తీరును పరిశీలించిన కలెక్టర్ ఎక్కడ కూడా ప్రాణనష్టం వంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పునరావాస శిబిరాలలో ఆశ్రయం ఉంటున్న వారికి భోజనం, మంచినీరు వంటి సదుపాయాలు కల్పించాలని, ముంపు గ్రామాలలో ఎవరు కూడా చిక్కు బడి పోకుండా కట్టు దిట్టంగా వ్యవహరించాలని సూచించారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో అధికారులు, సిబ్బంది అందరూ వరద బాధితులకు సహాయంగా నిలుస్తూ, వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించాలని, ప్రభుత్వ యంత్రాంగం యావత్తూ వారి వెంటే ఉందన్న భరోసాను కల్పించాలని హితవు పలికారు. ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ కారణంగా ముంపునకు గురైన వరి, సోయా, పత్తి, కంది తదితర పంటలను కలెక్టర్ పరిశీలించారు. వరద నీటి ఉధృతి తగ్గిన వెంటనే క్షేత్ర స్థాయిలో సర్వే జరిపించి పంట నష్టం అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి పంపుతామని బాధిత రైతులకు తెలిపారు. ప్రస్తుతం ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటూ, వరద బాధితులకు సహాయక చర్యలు కొనసాగించడంపై దృష్టిని కేంద్రీకరించామని అన్నారు. శ్రీరాంసాగర్ కు వరద పోటెత్తడం వల్ల బ్యాక్ వాటర్ కారణంగా ఆయా గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కు కుపోయాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని శ్రీరాంసాగర్ రిజర్వాయర్ ద్వారా 5 లక్షల క్యూసెక్కుల పైచిలుకు వరద జలాలను ఫ్లడ్ గేట్ల ద్వారా దిగువ గోదావరిలోకి వదులుతున్నామని తెలిపారు. దీనివల్ల ముంపు గ్రామాల్లో బ్యాక్ వాటర్ తగ్గి శుక్రవారం సాయంత్రం నాటికి జలదిగ్బంధం నుంచి బయటకు వస్తాయని కలెక్టర్ తెలిపారు. ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు, 7వ బెటాలియన్ పోలీసు బృందాలు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగిస్తున్నాయని, వరద తగ్గిన వెంటనే దెబ్బతిన్న రోడ్లు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లు తదితర వాటికి యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి సదుపాయాలు పునరుద్ధరిస్తామని అన్నారు. భారీ వర్షాలతో వరద ఉధృతి కొనసాగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఏసీపీ రామారావు తదితరులు ఉన్నారు.

## గోడ గడియారాలు పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

రేపల్లెవాడ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఫోటోతో ముద్రించబడిన గోడ గడియారాలు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్, రేపల్లెవాడ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి శ్రీను, మండల యూత్ నాయకులు మడుపల్లి రాంప్రసాద్, మడుపల్లి నాగేశ్వరరావు, మచ్చు శాఖ అధ్యక్షుడు మాసపోయిన రామారావు , నాగులవంచ సహకార సంఘ వైస్ చైర్మన్ పాలకుర్తి వెంకటేశ్వర్లు, మడిపల్లి వెంకటేశ్వర్లు, షేక్ మేరా సాహెబ్ ,గ్రామ యువజన నాయకులు తాళ్లూరి హరీష్ ,గ్రామ మహిళా కాంగ్రెస్ నాయకురాలు వద్రానపు ఇందిర, పలువురు నాయకులు పాల్గొని విజయవంతం చేసినారు.

## విదేశీ పత్తి సుంకం రద్దు రైతాంగానికి విరుద్ధం

**అఖిలభారత ఐక్య రైతు సంఘం తీవ్ర విమర్శ**

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

విదేశీ పత్తి దిగుమతిపై ఉన్న 11% సుంకాన్ని రద్దు చేయడం దేశీయ రైతాంగాన్ని దివాలా తీయించే చర్య అని అఖిలభారత ఐక్య రైతు సంఘం ఖండించింది. టెక్స్టైల్ పరిశ్రమల లాభాల కోసం డిసెంబర్ 30 వరకు సుంకాల ఎత్తివేత దారుణమని, పత్తి మార్కెట్లో రైతు ప్రయోజనాలు తీవ్రంగా దెబ్బతింటాయని సంఘం ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్షుడు మల్లీదు నాగేశ్వరరావు, కార్యదర్శి కోలేటి నాగేశ్వరరావు తెలిపారు. అమెరికా సబ్సిడీల కారణంగా విదేశీ పత్తి చవకగా అందుబాటులో ఉండటంతో కంపెనీలు గోదాముల్లో నిల్వ చేసుకుంటే దేశీయ పత్తికి కొనుగోలు దారులు లేక రైతులు నష్టపోతారని హెచ్చరించారు. రైతు ఆత్మహత్యలు పెరిగే ప్రమాదం ఉందని, ప్రధాని వెంటనే ఈ జీవోను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 1, 2, 3 తేదీల్లో గ్రామస్థాయిలో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

## సూర్య విక్రమాదిత్య జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క,నందిని భట్టి విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్య పుట్టినరోజు ఘనంగా నిర్వహించబడింది.మండల కేంద్రంలో బాణ సంచాలు కాల్చి,మిఠాయిలు పంచి, కేక్ కట్ చేసి సూర్య విక్రమాదిత్య కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ విజయాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండల పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, చింతకాని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కంచుమర్తి రామకృష్ణ,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మడపల్లి భాస్కర్, చింతకాని మండల అధికారి ప్రతినిధి కూరపాటి కిషోర్, చింతకాని మండలం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, మైనార్టీ సేల్ అధ్యక్షుడు పాషా సేవాదాల అధ్యక్షుడు సతీష్, చింతకాని మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రవికుమార్ పాషా మాజీ ఎంపీటీసీలు ఓర్సు వీరభద్రం, బొర్రా ప్రసాదరావు,మండల నాయకులు నాగార్జున, ఆవుల నాగేశ్వరరావు, కోటేశ్వరరావు ,నెల్లూరు కోటేశ్వరరావు, ఆలస్యం బసవయ్య పాల్గొన్నారు.

## నాగులవంచ రైల్వే స్టేషన్ సమస్యపై బిజెపి అధ్యక్షులను కలిసిన మండల బిజెపి నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగులవంచ రైల్వే స్టేషన్ లో ఉన్నటువంటి సమస్యలుపై రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు ని తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ ఆఫీసులో కలిసి మెమోరడం ఇవ్వడం జరిగింది. ప్రధానంగా రైల్వేస్టేషన్లో ప్రయాణికులు కూర్చోవడానికి బల్లాలు, మంచినీటి సదుపాయాలు, విద్యుత్తు లైట్లు, ఫుట్ వర్ బ్రిడ్జి సమస్యలపై వారిని మర్యాద పూర్వకంగా కలిసి ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. వారు కూడా వెంటనే సానుకూలంగా స్పందించి రైల్వే వారితో మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తామని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చింతకాని బిజెపి మండల అధ్యక్షులు కొండా గోపి తో పాటు, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి , అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు , కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు సోమగాని ఎల్లారావు గౌడ్ , అమరనేని విజయ్, నాగులు, వెంకటనారాయణ,పరుశురాము తదితరులు పాల్గొన్నారు.

# సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం

**రాష్ట్ర కార్యదర్శి భూలోకం విజయ్ కాంత్ రావు ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ జిల్లా సైక్లింగ్ సంఘం ఆధ్వర్యంలో సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు నిజామాబాద్ నగరంలో విద్యార్థులతో సైకిల్ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా యువజన క్రీడల ఇన్చార్జ్ అధికారి బి. పవన్ కుమార్ ప్రారంభించి మాట్లాడుతూ భారతదేశం ఆగస్టు 29న మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకుంటుందని, క్రీడా దిగ్గజాలను గౌరవించడానికి, శారీరక దృఢత్వాన్ని ప్రోత్సహించడానికి 2025 థీమ్ “శాంతియుత సమాజాలను ప్రోత్సహించడానికి క్రీడ”, ఐక్యత, జట్టుకృషిని పెంపొందించడంలో క్రీడల పాత్రను నొక్కి చెబుతుందన్నారు. ఈ వేడుక ఫిట్ ఇండియా మిషన్ సహకారంతో 3 రోజుల పాటు దేశవ్యాప్తంగా జరుగుతుందన్నారు. అనంతరం రాష్ట్ర సైకిల్ సంఘం ప్రధాన కార్యదర్శి భూలోకం విజయ్ కాంత్ రావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకునేటప్పుడు భారతదేశం ఉత్సాహంతో పునరుజ్జీవింపబడుతుందన్నారు. పరీక్షించబడిన పోటీతత్వం, సహకారం, శారీరక శ్రేయస్సు, శక్తివంతమైన జ్ఞాపకార్థం ఈ ప్రత్యేక రోజు క్యాలెండర్లో మాత్రమే కాకుండా హాకీ మైదానంలో అతని మాయా సామర్థ్యాలు ఒక దేశాన్ని మేల్కొల్పిన మేజర్ ధ్యాన్ చంద్ వారసత్వానికి సంతోషకరమైన వేడుక అని అన్నారు. జాతీయ క్రీడ దినోత్సవం అన్ని పౌరులను, వర్ధమాన క్రీడాకారులను, అప్పుడప్పుడు ఔత్సాహికులను న్యాయమైన క్రీడా కదలిక, స్ఫూర్తిని, క్రీడ అందించే జీవితకాల అభ్యాసాలను జరుపుకోవడానికి ఆహ్వానిస్తుందన్నారు. జీవిత క్రీడలో ఎవరైనా మైదానంలో, వెలుపల క్రమశిక్షణ, స్థితిస్థాపకత, ఐక్యతను పెంపొందించుకోవడం ద్వారా ఛాంపియన్‌గా ఉండగలరని గుర్తు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రవి పబ్లిక్ స్కూల్ యాజమాన్యం సరళ మహేందర్ రెడ్డి, శ్యామ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీకాంత్, సైక్లింగ్ సంఘం సభ్యులు దుర్గ మల్లేష్, ప్రభాకర్, ఆర్. నరేష్ కుమార్ , మురళి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## రెంజల్ మండలంలో సిపి పర్యటన..

- వరద ప్రభావిత ప్రాంతాల పరిశీలన...
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన...
- అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను ఆశ్రయించాలి....

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్



గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నిజాంసాగర్ కెనాల్ మరియు శ్రీరాం సాగర్ ప్రాజెక్టు నుండి వస్తున్న బ్యాక్ వాటర్ వల్ల గోదావరి నది నుండి వస్తున్న వరదల నేపథ్యంలో రెంజల్ మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాలను పోలీస్ కమిషనర్ సాయి చైతన్య శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కందకుర్తి వద్ద ఉన్న గోదావరి వంతెన,పుష్కర ఘాట్లను, అలాగే తాడిబిలోలి సమీపంలో ఉన్న వరద ప్రాంతాలను పరిశీలించారు. కందకుర్తిలో నిజాంసాగర్ కెనాల్ నుండి భారీగా వస్తున్న వరద ప్రవాహం కారణంగా, అలాగే ఎస్సార్ ఎస్పీ ద్వారా గోదావరి వంతెన మరియు చుట్టుపక్కల ప్రాంతాలు ముంపునకు గురైనట్లు ఆయన గుర్తించారు. అదేవిధంగా, బైంసా నుండి బాసర వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న తాడిబిలోలి వద్ద వరద నీరు ప్రవహిస్తున్నట్లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...రానున్న రెండు మూడు రోజులు కూడా అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిందని,కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో రెంజల్ పోలీస్ స్టేషన్, డయల్ 100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712659700 కి సంప్రదించాలని సూచించారు. కూలిపోయే స్థితిలో ఉన్న ఇళ్లను ఖాళీ చేసి, ప్రభుత్వ పాఠశాలలు వంటి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని ప్రజలను కోరారు. ఈ పర్యటనలో బోధన్ ఏసీపీ పి. శ్రీనివాస్, బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు, రెంజల్ ఎస్ఐ కె. చంద్రమోహన్, మండల తహసిల్దార్ సావన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి బేస్ బాల్ పోటీలకు జిల్లా క్రీడా కారులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



జాతీయస్థాయి బేస్బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు నిజామాబాద్ జిల్లా క్రీడాకారులు ఎంపికైనట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సూపర్ వినోద్ తెలిపారు. ఇటీవల అదిలాబాద్ జిల్లాలో జరిగిన సీనియర్ మహిళల పురుషుల బేస్ బాల్ టోర్నమెంట్ లో బాలికల జట్టు విజయానికి ముందుండి నడిపించిన సౌమ్యారాణి (ఆర్మూర్ టీఎస్ డబుల్ ఆర్ ఎస్ డిగ్రీ కళాశాల), శృతి (జీజీ కాలేజ్ నిజామాబాద్), అనూష, శరణ్య (టీఎస్ డబుల్ ఆర్ ఎస్ సుద్దపల్లి), పురుషుల విభాగంలో సాయికుమార్ (జి జి కాలేజ్) ఈ క్రీడాకారులు ఈ నెల 28 నుంచి 31 వరకు మహారాష్ట్ర అమరావతిలో జరగబోయే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలంగాణా రాష్ట్ర బేస్ బల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శ్వేతా మేడం తెలిపారన్నారు. ఈ క్రీడాకారులను జిల్లా అధ్యక్షుడు ఎల్. మధుసూదన్ రెడ్డి, జిల్లా సెక్రటరీ సొప్పరి వినోద్, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శులు మరకంటి గంగామోహన్, జిల్లా సాఫ్ట్ బాల్ అకాడమీ కోచ్ నరేష్, మౌనిక, పీఈటీలు జోష్ణ, నర్మద, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం, 30-08-2025


# భారీ వర్షాలు, బ్యాక్ వాటర్ కారణంగా దెబ్బతిన్న సోయా పంటలు...

**ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం అందించాలి...బీజేపీ నేతలు..**

**రెంజల్ మండలంలో పర్యటించిన బిజెపి నేతలు...**



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి / రెంజల్

బోధన్ నియోజకవర్గంలోని రెంజల్ మండలంలో భారీ వర్షాలు, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ కారణంగా నీట మునిగి తీవ్రంగా దెబ్బతిన్న సోయా పంటలను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి,వడ్డీమోహన్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. పంటలు కోల్పోయి నష్టపోయిన రైతులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమం, నీలా గ్రామాల్లోని గోదావరి తీర ప్రాంతాలను పర్యటించిన బీజేపీ నేతలు, కందకుర్తి వద్ద నీటి ప్రవాహాన్ని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలు, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ కారణంగా గోదావరి,మంజీరా తీర ప్రాంతాల్లో పంట నష్టం ఎక్కువగా జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. వరదలు, బ్యాక్ వాటర్ కారణంగా నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి రూ. 30,000చొప్పున ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, వారికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఈ పర్యటనలో బీజేపీ మండల అధ్యక్షుడు క్యాతం యోగేష్, సీనియర్ నాయకులు మేక సంతోష్, జిల్లా సోషల్ మీడియా ఇన్‌ఛార్జి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



## పూజలు చేస్తున్న ప్రొద్దుటూరు గ్రామ భక్తులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ప్రొద్దుటూరు గ్రామములో శ్రీ అయ్యప్ప గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో కొలువై ఉన్న శ్రీ విగ్నేశ్వరుడు విగ్రహం వద్ద పూజలు చేస్తున్న ప్రొద్దుటూరు గ్రామ భక్తులు.

# పద్మావతి ప్లాజాలో 'ప్లాజా కా రాజా' పేరిట గణపతి నవరాత్రి ఉత్సవాలు..

**అనంతరం యువ కెరటం కళ్యాణి శివకృష్ణ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం..**



టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని పద్మావతి ప్లాజాలో 'ప్లాజా క రాజా' పేరిట కొలువుదీరిన గణనాథుడిని భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహిస్తున్నారు. ప్లాజా కా రాజా వినాయకుడికి పూజలు నిర్వహించిన అనంతరం మండపం వద్ద యువ కెరటం న్యూ వేంకటేశ్వర మొబైల్స్ షాపు, కళ్యాణి శివకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దఎత్తున అన్న ప్రసాద సమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణి శివకృష్ణ మాట్లాడుతూ, విఘ్నాలు తొలగించి తొలి పూజలు అందుకునే వినాయకుడికి సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. కొన్ని సంవత్సరాలుగా పద్మావతి ప్లాజాలో వివిధ రూపాలలో కొలువుతీరుతున్న గణనాథుడికి భక్తులతో కలిసి సేవ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాబోవు రోజుల్లో 'ప్లాజా కా రాజా ' గణేశుడి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో మరింత గొప్పగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవ, తోట భాస్కర్, శ్రీపతి, ప్రసాద్ ప్రభృతులు పాల్గొన్నారు...

# శ్రీశైల భ్రమరాంభికా మల్లికార్జున స్వామి వారిని దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే కృష్ణా రావు




టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శ్రీశైలాన్ని సందర్శించి స్వామి మల్లికార్జున స్వామి, భ్రమరాంబ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు కూకట్ పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ కూడా పాల్గొన్నారు. ఆలయం లో పూజా కార్యక్రమాల్లో, ప్రత్యేక అభిషేకం, అర్చన నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి తీర్థ ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, శాంతి, సంపద కోసం, మల్లికార్జున స్వామి వారిని దర్శనం చేసుకోవడం జరిగింది. ఇలాంటి పవిత్ర స్థలాన్ని దర్శించడం ఒక విశిష్ట అనుభూతి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, తదితరులు, పాల్గొన్నారు..

# నాగన్‌పల్లి వంతెనకు మరమ్మత్తులు

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

బోధన్ పట్టణ శివారులోని నాగన్ పల్లి వంతెన కుంగడం తో అధికారులు మరమ్మత్తులు చేపట్టారు. నేషనల్ హై వే నిర్మాణం లో భాగంగా ఈ వంతెనను నిర్మించారు. వంతెన నిర్మించి సంవత్సరం గడవక ముందే కుంగడంతో వాహనదారులలో ఆందోళన పెరిగింది. స్థానికులు సైతం అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనితో స్పందించిన అధికారులు శుక్రవారం వంతెన మరమ్మత్తు పనులను చేపట్టారు.



# స్థానిక సమస్యలను పరిష్కరించాలి

- కనీస వేతనాలు, ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలి
- భారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ఆదుకోవాలి
- సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలో స్థానిక సమస్యలను పరిష్కరించాలని, భారీ వర్షాల వల్ల నష్టపోయిన ప్రజలకు రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో అంగన్వాడి, ఆశ, గ్రామపంచాయతీ, బిల్డింగ్ వర్కర్స్, మున్సిపల్, మధ్యాహ్న భోజనం వివిధ రంగాలలో కార్మికులు పనిచేస్తున్న వారికి కనీస వేతనాలు అమలు చేయడంతో పాటు ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం, పర్మినెంట్ చేయాలని, గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, మౌలిక సదుపాయాలను కల్పించాలని, సబ్బులు, నూనెలు, బూట్లు, బ్యాటరీ, సైకిల్, సెలువులు, బీడీ కార్మికులకు కనీస వేతనాలు, జీఎస్టీని రద్దు చేయాలని, 26 రోజులు పని కల్పించాలన్నారు. అదేవిధంగా ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని, పని భారం తగ్గించాలని, అధికారుల వేధింపులను ఆపాలని, మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, జిల్లా వ్యాప్తంగా అన్నిప్రభుత్వ హాస్పిటల్స్, మెడికల్ కాలేజెస్, హాస్టల్స్ లో పనిచేస్తున్న పేషంట్ కేర్, శానిటేషన్, స్వీపర్, సెక్యూరిటీ తదితర కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలన్నారు. ఆరోగ్యశ్రీలో పనిచేస్తున్న ఆరోగ్యమిత్రాలు జిఓ నెంబర్ 60 ప్రకారం డిఈఓ క్యాడర్, శాలరీ కోసం ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని . కాంట్రాక్ట్ ఏఎన్ఎంల స్థానిక సమస్యలు పని భారం వేధింపులు బకాయి వేతనాలు ఇతర సమస్యలు నేషనల్ హెల్త్ మిషన్లో పనిచేస్తున్న వివిధ రంగాలలో కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లాలో భారీ వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర విపత్తుగా పరిగణించి రైతాంగానికి ఆదుకోవాలని, ఎకరానికి 50 వేల చొప్పున పంట నష్టం నష్టపరిహారం చెల్లించాలని, జిల్లాలో ఇండ్లు నీటితో మునిగిపోవడం వల్ల వారికి తక్షణ సాయం కింద కింటల్ బియ్యాన్ని రూ.10 వేల నగదును వెంటనే ఇవ్వాలని, శిథిలావస్థలో ఉన్న ఇండ్లు కూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు, జిల్లా ఉపాధ్యక్షుడు జంగం గంగాధర్, జిల్లా నాయకులు కటారి రాములు, మొహమ్మద్ రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

# 'జాతీయ క్రీడా దినోత్సవ క్రీడల నిర్వాణకు వర్షం అడ్డంకి'

- జలమయమైన క్రీడా మైదానం
- రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన డివైఎస్ఓ పవన్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్






జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నిర్వహించాల్సిన క్రీడల నిర్వహణకు వర్షం అడ్డంకిగా నిలిచింది. ప్రతి సంవత్సరం ఆగస్టు 29న హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్చంద్ జయంతి సందర్భంగా జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా క్రీడా దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్న పద్ధతి. అయితే ఇదివరకే సంబంధిత శాఖ ఇన్చార్జి అధికారి పవన్ కుమార్ వారం రోజులపాటు నిర్వహించాల్సిన క్రీడల షెడ్యూల్డ్ ను ఈనెల 23న వెల్లడించారు. ఈనెల 23 నుంచి 31 వరకు వివిధ క్రీడల నిర్వహణ కార్యక్రమాలను నిర్వహించే ప్రణాళిక రూపొందించారు. ఇందులో భాగంగా 23న స్కేటింగ్, 24న టైక్వాండో, 25న వైద్య ఆరోగ్య శిబిరం, 26న వయసు పైబడిన క్రీడాకారులకు వివిధ క్రీడా పోటీలు, 27న ఫన్ గేమ్స్ నిర్వహిస్తున్నట్లు షెడ్యూల్డ్ లో ఉన్నాయి. షెడ్యూల్ ప్రకారం వివిధ క్రీడా పోటీలు నిర్వహిస్తుండగానే గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షం కారణంగా మైదానం జలమయమై క్రీడల నిర్వహణకు అనుకూలించకపోవడంతో ఈనెల 28 నుంచి జరగాల్సిన వివిధ క్రీడా పోటీలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. అయితే ఈనెల 28న క్రీడలకు సంబంధించిన చర్చ నిర్వహించాల్సి ఉండగా ఆ కార్యక్రమం రద్దయింది. అదేవిధంగా 29న 6ఏ సైడ్ హాకీ, అండర్ 17 బాయ్స్ బాస్కెట్బాల్ టోర్నమెంట్ ను సైతం రద్దు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అదేవిధంగా ఈనెల 30న సాంప్రదాయ క్రీడా పోటీలు, 31న సైక్లింగ్ పోటీల నిర్వహణకు సంబంధించిన వివరాలను తెలియజేయలేదు. ఇదిలా ఉండగా ఇప్పటివరకు జరిగిన క్రీడా పోటీలకు సంబంధించిన విజేతల బహుమతులు, ఇతర వివరాలు వెల్లడించాల్సి ఉంది. ఏది ఏమైనప్పటికీ ఈ సంవత్సరం క్రీడా పండుగ సంబరాలకు వర్షం బ్రేక్ వేసింది. ఈ సంబరాల కొనసాగింపు ప్రక్రియ తిరిగి నిర్వహిస్తారో లేదో వేచి చూడాలి.

# నీటిని వేడిచేసి తాగాలి..

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్



భారీ వర్షాలకు చెరువులలో నీరు చేరడంతో మట్టితో కూడిన నీరు సరఫరా అవుతుందని నీటిని వేడి చేసి తాగాలని బోధన్ మునిసిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ తెలిపారు. బోధన్ పట్టణానికి తాగు నీరు అందించే బెల్లాల్ చెరువు లోకి వర్షపు నీరు చేరిందన్నారు.దీనివలన సరఫరా చేసే నీరు మట్టి రంగు కలిగి ఉంటాయన్నారు. ఈ నీటిని కాచి చల్లార్చి తాగాలని సూచించారు. ఇందువల్ల ఎటు వంటి ఇబ్బందులు ఉండవని అన్నారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్

హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని జిల్లా యువజన క్రీడాభివృద్ధి అధికారి బీ. పవన్ కుమార్ తన కార్యాలయంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులను, బాలబాలికలను మైదానాలకు తీసుకురావాల్సిన గురుతర బాధ్యత తల్లిదండ్రుల పై ఉన్నదన్నారు. ఈ తరం క్రీడాకారులు ధ్యాన్ చంద్ నుస్ఫూర్తిగా తీసుకొని ముందుకు పోవాలని అన్నారు. అనంతరం కార్యాలయ సిబ్బందిని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, రిటైర్డ్ యువజన క్రీడా అధికారి జె. ముత్తెన్న, ఏ. సురేష్, గంగాదాస్, చంద్రశేఖర్, శేఖర్, సతీష్, సందీప్ గౌడ్, మహేష్, సత్యనారాయణ పాల్గొన్నారు




# ముంపు గ్రామాలలో సహాయక చర్యలు...

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్



మంజీరా పరివాహక ముంపు గ్రామాలలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా సహాయక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణ రెడ్డి తెలిపారు. శుక్రవారం మంజీరా ముంపు గ్రామాలలో చేపడుతున్న సహాయక చర్యలను పరిశీలించారు. ఈ ప్రాంతాలలో దెబ్బ తిన్న రహదారులను పరిశీలించారు. సాలురా మండలంలోని హున్సా, మందర్నా,కాజాపూర్ ప్రాంతాల ప్రజలను సాలురా లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించామన్నారు. హున్సా గ్రామం వద్ద 7వ బెటాలియన్ దళాన్ని నియమించామన్నారు. హంగర్గ గ్రామానికి శ్రీ రామ్ సాగర్ నీటి ముప్పు కారణం గా అక్కడ అగ్ని మాపక సిబ్బంది, జాతీయ విపత్తు సహాయక బృందాల సహకారంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామని అన్నారు. శ్రీ రామ్ సాగర్ నుంచి ఐదు లక్షల క్యూసిక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తునందున గ్రామాలలోకి నీరు వచ్చే అవకాశలు తగ్గు తాయని వివరించారు. జిల్లా కలెక్టర్ వెంట సబ్ కలెక్టర్ వికాస్ మహాతో, ఎంపిడిఓ శ్రీనివాస్, తాసీల్దార్ శశి భూషణ్,ఏసీపీ శ్రీనివాస్, సిఐ విజయ బాబు,ఎస్సై మచ్చేందర్ రెడ్డి,ట్రాన్స్ కో అధికారులు ,తదితరులు ఉన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ఖమ్మం పాటి పద్మ, విజయ్ దంపతులు దాతృత్వం..

- 'పేద విద్యార్థులకు ఏకరూప దుస్తుల వితరణ'
- పొక్కుల శ్రీకళ చేతుల మీదుగా దుస్తుల పంపిణీ..
- ఉత్తమ ఫలితాల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పిల్లలను చదివించండి.. ప్రిన్సిపాల్ సదానందం

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మహబూబాబాద్ లో విద్యనభ్యసిస్తున్న 50 మంది తల్లితండ్రులు లేని విద్యార్థులకు యూనిఫాములను అందజేయడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందం అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దాత ఖమ్మం పాటి పద్మ, విజయ్ దంపతులు దాతృత్వం ప్రకటించి 50 మంది విద్యార్థులకు పొక్కుల శ్రీకళ చేతుల మీదుగా యూనిఫామ్ లను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం దాతలకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రిన్సిపల్ సదానందం మాట్లాడుతూ కళాశాలలో 550 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, నాణ్యమైన విద్యను అందజేస్తున్నామని, అన్ని వసతులతో కూడుకున్న ప్రభుత్వ కళాశాలలో అత్యధికంగా విద్యార్థులు చేరుతున్నారని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఇంజనీరింగ్ లో ఏ ర్యాంకులు సాధించిన ప్రైవేటు కళాశాలలో ఉచితంగా చదువుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తున్నదని ,అదే క్రమంలో కళాశాలలో తల్లిదండ్రులు లేని అనాథ విద్యార్థులకు దాతల సహకారంతో ఉచితంగా యూనిఫాములను , అలాగే వార్షిక పరీక్షల ఫీజులు చెల్లించలేని విద్యార్థులకు కూడా పరీక్ష ఫీజులను కూడా చెల్లిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు మెరుగైన ఫలితాలను సాధిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తమ పిల్లలను చదివించి ఆర్థిక భారం పడకుండా అత్యుత్తమ బోధన పొందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కుమార్, సాదిక్ అలి, పర్వీన్ బేగం, చొప్పరి శ్రీనివాస్,బి శ్రీను, రవి, కిరణ్, స్వాతి, నవీన్, భార్గవి, కిరణ్ కుమార్, స్వాతి, రాణి, సురేందర్, స్వరూప, సృజన, అఫ్రోజ్ , శ్రవణ్, భాగ్యలక్ష్మి, రమేష్,లక్ష్మి, బుడమ రవి, సత్యనారాయణ, కళావతి, తదితరులు పాల్గొన్నారు..

# తుది ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలి

**కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్

మండల కేంద్రాలు, గ్రామ పంచాయతీలు, వార్డుల వారీగా విడుదల చేసిన ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30వ తేదీ వరకు తెలియజేయాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు చేర్పులు జరిపిన మీదట సెప్టెంబర్ 2వ తేదీన వార్డు, గ్రామ పంచాయతీల వారీగా ఫోటోతో కూడిన తుది ఓటరు జాబితాను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.., రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని అన్ని పంచాయతీ కార్యాలయాల్లో వార్డుల వారీగా ముసాయిదా ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను ఈ నెల 28న ప్రదర్శించడం జరిగిందన్నారు. ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాల విషయంలో ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా ఈ నెల 30 వరకు అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని, 31న అభ్యంతరాలను పరిష్కరిస్తామని, అనంతరం సెప్టెంబర్ 2న తుది ఓటరు జాబితాను విడుదల చేస్తామని తెలిపారు. ఈ నెల 30న ( శనివారం ) మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆ సమావేశంలో పోలింగ్ కేంద్రాలు, ఓటరు జాబితా పై అభ్యంతరాలు తెలపవచ్చని కలెక్టర్ సూచించారు. తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఫెన్సింగ్‌లో శివానికి సిల్వర్ మెడల్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్



తెలంగాణ రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలలో నిజామాబాద్ జిల్లాకు చెందిన ఏ. శివాని సిల్వర్ మెడల్ సాధించినట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఏ. శ్రీకాంత్ తెలిపారు. నిజామాబాద్ జిల్లాలోని బాల్కొండ మండలంలో గల కిసాన్ నగర్ సెయింట్ ఎలిజబెత్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న శివాని తనదైన శైలిలో ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో రజత పథకాన్ని సాధించారు. ఇటీవల హైదరాబాద్ లోని మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్స్ హాస్పిటల్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో హెూరాహెూరీగా సాగిన ఫైనల్ మ్యాచ్ లో మేడ్చల్ జిల్లా క్రీడాకారిణి చేతిలో 10 ఎ 7 పాయింట్లతో ద్వితీయ స్థానాన్ని సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రెవరెండ్ సిస్టర్ సుందరి, పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ మేరీ, ప్రైమరీ ఇంచార్జ్ సిస్టర్ సురేఖ, ఉపాధ్యాయ సిబ్బంది, వ్యాయామ ఉపాధ్యాయులు ఏ. శ్రీకాంత్, కవిత, విద్యార్థినిని అభినందించారు.

# 40 నిరాశ్రయులను ఆదుకున్న పోలీసులు



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

వరదల కారణంగా బోర్గం సమీపంలో ఆశ్రయం కోల్పోయిన 40 మందికి పోలీసులు ఆశ్రయం కల్పించారు. నిజామాబాదులో భారీ వర్షాలు కురుస్తున్నందున బోర్గం పాంగ్ర వాగు నీళ్లు ఉప్పొంగి ప్రవహించడంతో బ్యాంక్ కాలనీలో నాలా ప్రక్కన ఉన్న దాదాపు 15 కుటుంబాలు నివసిస్తున్న గుడిసెలోకి నీళ్లు రావడంతో వారు నిరాశ్రయులయ్యారు. దాంతో కమిషనర్ ఆఫ్ పోలీసు పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు నిజామాబాద్ ఎసిపి రాజా వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నగర సిఐ శ్రీనివాస్ రాజు, ఫోర్త్ టౌన్ ఎస్సై శ్రీకాంత్, ఉదయ్, సిబ్బంది కలిసి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని శివాజీ సమితి, స్థానికుల సహాయంతో అక్కడి నుంచి తరలించారు. అదే విధంగా వారికి పండ్లు పంపిణీ చేసి వారిని సురక్షిత ప్రాంతం బింగి ఫంక్షన్ హాల్ లో మహిళలు, చిన్నపిల్లలు, పెద్దవాళ్ళు కలిపి దాదాపు 40 మందికి ఆశ్రయం కల్పించారు.

# కార్పొరేటర్ రవీందర్ రెడ్డిని కలసిన గీతా నగర్ కాలనీ నూతన కమిటీ సభ్యులు..

**కమిటీ సభ్యులను సత్కరించిన రవీందర్ రెడ్డి..**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

బాలనగర్ డివిజన్ పరిధిలోని గీతా నగర్ కాలనీ నూతన కమిటీ సభ్యులు, బాలనగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా కార్పొరేటర్ రవీందర్ రెడ్డి నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కాళిదాస్, కోశాధికారి కిషోర్ కుమార్ లను షాలువ తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు..



# 'మన మాతృభాషను కాపాడుకోవాలి'

**గిరిరాజ్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ పి. రామ్మోహన్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



మన మాతృభాషను కాపాడుకోవాలని గిరిరాజ్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ పి. రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ పి. రామ్ మోహన్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ మనందరం తెలుగు భాషను కాపాడుకోవాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ రంగరత్నం మాట్లాడుతూ మాతృభాషను కాపాడుకోవడం అంటే మన చరిత్రను, సంస్కృతిని, అస్థిత్వాన్ని కాపాడుకోవడం అని అన్నారు. ఐ.క్యూ.ఏ. సి.కో-ఆర్డినేటర్ డాక్టర్ రాజేశ్ అన్ని భాషలు ముఖ్యమే అయినప్పటికీ మాతృభాషను కాపాడుకోవాలని, గిడుగు వారు సవరభాషకు విశేషమైన కృషి చేశారన్నారు. తెలుగు విభాగం అధిపతి లెఫ్టినెంట్ డాక్టర్ రామస్వామి మాట్లాడుతూ పరిమిత ప్రయోజనాలు ఉన్న గ్రాంథిక భాష నుంచి అపరిమితమైన ప్రయోజనాల కోసం వ్యవహారిక భాషోద్యమాన్ని నడిపిన గిడుగు వారి కృషి ఫలితంగానే నేడు ప్రచార సాధనాలలో, సినిమాలలో, పత్రికలలో, పాఠ్యాంశాలలో, పరిశోధనలలో, సాహిత్య రచనలలో వ్యవహారిక భాష విరి విగా వాడబడుతుందని అన్నారు. శాసనాలను పరిశీలించి ప్రాచీన గ్రంథాలను శోదించి, వ్యవహారిక భాష వాడుక పూర్వం నుంచే ఉందని నిరూపించి, గ్రాంథికవాదుల మీద గిడుగు విజయం సాధించాడన్నారు. భాషా ఉద్యమం కోసం "తెలుగు" అనే పత్రికను నడిపాడన్నారు. తెలుగు భాష పైన అద్భుత మైన ప్రసంగాలు చేసిన విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్.వో. డాక్టర్ దండు స్వామి, అదనపు అకాడమిక్ కోఆర్డినేటర్ రాహుల్, కార్యక్రమ నిర్వాహకురాలు డాక్టర్ శమంత, తెలుగు అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాస్, కె. గంగాధర్, ఆర్. రాజేశ్వర్, రాధిక, అర్చన, రాజశేఖర్, ప్రతిభ, సుభాషిని దేవి, లావణ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిర్పూర్ జెడ్‌పిహెచ్‌ఎస్‌లో తెలుగు భాషా దినోత్సవం..



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ రూరల్

మోపాల్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా జరిగింది. వ్యవహార భాషా ఉద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిరిపూర్ లో ఘనంగా తెలుగు భాష దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వి. సత్యనారాయణ మాట్లాడుతూ వ్యవహార భాషగా తెలుగుని గ్రాంథిక భాష నుంచి మళ్లించిన వైతాళికుడు గిడుగు రామ్మూర్తి పంతులు అన్నారు. వారి అడుగుజాడలలో తెలుగు భాష ఔన్నత్యాన్ని అందరూ కాపాడుకుంటూ, మునుముందుకు వెళ్లాలని వారు విద్యార్థులకు పిలుపునిచ్చారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకి వివిధ తెలుగు పోటీలను నిర్వహించారు. ఒక నిమిషం తెలుగులోనే మాట్లాడడం, తెలుగు అంటే నాకు ఇష్టం ఎందుకంటే.. వ్యాసరచన, తెలుగు పదవినోదం, తెలుగు పఠనం మొదలైన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలైన విద్యార్థులందరికీ చిమ్మపూడి ఫౌండేషన్ హైదరాబాద్ వారు అందించిన బహుమతులను, ధ్రువీకరణ పత్రాలను అందించారు. తెలుగు భాష దినోత్సవ కార్యక్రమాన్ని పాఠశాలలో నిర్వహించిన తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ కాసర్ల నరేష్ రావును ప్రధానోపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామల, మోహన్, అక్బర్ బాషా, వందన, డాక్టర్ హజారే శ్రీనివాస్, లలిత పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ రైల్వే డివిజనల్ మేనేజర్‌కు వినతి పత్రం



టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని

నాగులవంచ రైల్వేస్టేషన్లో రాత్రి ప్యాసింజర్ని ఆపాలని, ప్లాట్ఫామ్స్ కరెంటు సౌకర్యం కల్పించాలని, ప్రయాణికులకు షెడ్లు బల్లలు, నడక వంతెన ఏర్పాటు చేయాలని శుక్రవారం రోజున చింతకాని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సికింద్రాబాద్ రైల్వే డివిజనల్ మేనేజర్ వారి కార్యాలయంలో విజ్ఞాపన పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుడ్ల వెంకటేశ్వర్లు, కరణం తిరుమలరావు, అమర్నేని విజయ్ ఉన్నారు.

# పెంటా కలాన్ విండో పరిశీలించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్



బోధన్ మండలం పెంటా కలాన్ లో గల పెగడపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంను జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా ఎరువుల నిల్వలను తనిఖీ చేశారు.రైతులకు సరిపడంత ఎరువులు వివరాలు, యూరియా సరైన మోతాదులో లభిస్తుందా అని అక్కడున్న రైతులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ రైతులకు సూచించారు. కలెక్టర్ వెంట మాజీ విడిసి చైర్మన్ మేడి రవి ,రైతులు చిన్నారెడ్డి ,బీరయ్య ,ఆడేల్లి ,యాసిన్ ,రసూల్ ,పోశెట్టి ,సాయిలు ,గంగాధర్ ,అనిల్ సహకార సంఘం సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మణి సుధా మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో ఆకట్టుకున్న సంగీత విభావరి..

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



కూకట్ పల్లి సర్కిల్ వివేకానంద నగర్ కాలనీ గాయత్రి అపార్ట్మెంట్స్ ప్రాంగణంలో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీహాల్‌లో నెలకొల్పిన గణేష్ మండపంలో మణి సుధా మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో సంగీత విభావరి కార్యక్రమం నిర్వహించారు. అకాడమీ నిర్వాహకులు మణి సుధాకర్ పర్యవేక్షణ లో జరిగిన ఈ కార్యక్రమం లో భాగంగా చిన్నారులు ఆలపించిన ఆధ్యాత్మిక పాటలు, రామదాసు, అన్నమాచార్య కీర్తనలు, గణపతి పాటలు ఆకట్టుకున్నాయి. అనంతరం అసోసియేషన్ సభ్యులు గాయని, గాయకులకు బహుమతులు ప్రధానం చేశారు...

# ఓట్ చోర్ మోడీ అయితే నోట్ చోర్ రేవంత్

- దేశంలో దొంగలు పడ్డారు లాగా రాష్ట్రంలో ఓట్ల దొంగలున్నారు
- దోపిడి దొంగల కంటే ఓట్ల దొంగలు చాలా ప్రమాదం
- బిఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి




కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీల తీరు నీకేం కావాలో నాకు చెప్పు.., నాకేం కావాలో నీకు చెప్తా' అన్నట్టుగా ఉందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి ఆరోపించారు. ఒకవైపు ఓట్ల దొంగలు, మరోవైపు దోపిడీ దొంగలు ప్రజలకు అత్యంత ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు. నిజామాబాద్ జిల్లా కలెక్టర్, డీపీఓలతో ఫోన్ ద్వారా సంప్రదించిన అనంతరం జిల్లాలోని స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన కీలక సమాచారాన్ని ఆయన మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., ప్రస్తుత ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మగా మారిందని, బీసీ రిజర్వేషన్లు, వరదల నిర్వహణ వంటి కీలక సమస్యలపై దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వ యంత్రాంగం సన్నాహాలు ప్రారంభించిందని జీవన్ రెడ్డి తెలిపారు. జిల్లాలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ల పరిధిలో ఉన్న ఓటర్ల వివరాలను ఆయన తెలియజేశారు. అదేవిధంగా రేపు మండల కేంద్రాలలో జరిగే సమావేశాలలో మండల అధ్యక్షులు పాల్గొని ఓటరు జాబితాలో ఏమైనా మార్పులు, చేర్పులు (గ్రామం, పోలింగ్ బూత్, లేదా వార్డు మార్పు వంటివి) చేయాలనుకుంటే అవసరమైన ఆధారాలతో వెంటనే గ్రామ, మండల, పట్టణ శాఖ అధ్యక్షులను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
30-08-2025


# కెసిఆర్, హరీష్ రావులను అసెంబ్లీ వేదికగా దోషులుగా నిలబెట్టబోతున్నాం

- వందేళ్లు ఉండాల్సిన ప్రాజెక్టు మూడు ఏళ్లకే కూలిన కాళేశ్వరం ప్రాజెక్టు
- బిఆర్ఎస్, బిజెపి లకు 42 శాతం బీసీ రిజర్వేషన్ పై చిత్తశుద్ధి లేదు
- నిజామాబాద్ రూరల్‌లోని వరద బాధితులను ఆదుకుంటున్నాం
- వరదలపై ఎప్పటికప్పుడు స్పందించి అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటున్నాం
- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

కాళేశ్వరం ప్రాజెక్టు అతిపెద్ద స్కాం అని, గత కెసిఆర్ ప్రభుత్వం సుమారు లక్ష కోట్ల ఖర్చుపెట్టిన ప్రాజెక్టు నిర్వీర్యం అయిందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆరోపించారు. నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాళేశ్వరం ప్రాజెక్టు వంద ఏళ్లు ఉండాల్సినది, మూడేళ్లకే కూలిందని, గత ప్రభుత్వం తప్పు చేయలేదని బిఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్, హరీష్ రావులు అంటున్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై కమిటీ ఇచ్చిన నివేదిక అసెంబ్లీలో పెట్టుతున్నామని, కెసిఆర్ హరీష్ రావులు దోషులుగా తేలారని, రేపు జరగబోయే అసెంబ్లీ లో అసెంబ్లీ వేదికగా వారిద్దరిని దోషులుగా నిలబెట్టబోతున్నామని తెలిపారు. కెసిఆర్ ముందు నుంచి ఘోష్ కమిటీని వ్యతిరేకిస్తూ కమిటీ నివేదిక వచ్చిన తర్వాత కోర్టుని ఆశ్రయించి, నివేదిక నిలిపివేయాలని కోర్టులో పిటిషన్ వేశారని, ఇదంతా చూస్తే బిఆర్ఎస్ గత ప్రభుత్వం కెసిఆర్ తప్పు చేసినట్టు అర్థం అవుతుందని అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టామని, చట్టం చేసి గవర్నర్ పంపితే గవర్నర్ సంతకం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించగా కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ ఇవ్వడానికి వెనకడుగు వేస్తుందని అన్నారు. టిఆర్ఎస్ బిజెపి పార్టీలు అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ కు మద్దతు ఇచ్చి పార్లమెంటులో మద్దతు ఇవ్వకపోవడం టిఆర్ఎస్ బిజెపి లకు రిజర్వేషన్ల విషయంలో చిత్తశుద్ధి లేదని అన్నారు. కొత్తగా రిజర్వేషన్లలలో ఎవరికి ప్రవేశం ఇవ్వలేదని, బిజెపి పాలిత ప్రాంత రాష్ట్రాలలో ముస్లింలు బీసీల్లో ఉన్నారని, ఈ వంకతో రిజర్వేషన్లు అడ్డుకుంటున్న బిజెపి వారు పాలించే రాష్ట్రాల్లో ముస్లింలను తొలగించి చూపాలని అన్నారు. టిఆర్ఎస్ బిజెపి పార్టీలు బిసీలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని అన్నారు. అలాగే గురువారం రోజున నిజాంబాద్ రూరల్ నియోజకవర్గంలో కొన్ని గ్రామాలను ముంచేత్తిందని, వాడి, కొండూర్, బీరప్ప తండా, నడిమి తండా, లక్ష్మీ చెరువు తండా, చిన్న వాల్గోట్ పెద్ద వాల్గోట్ గ్రామాలలోకి భారీ ఎత్తున నీళ్లు వచ్చాయని, వందేళ్లలో లేనంత వరద వచ్చిందని అక్కడ ప్రజలు తెలిపారన్నారు. ఇక్కడ ఎలాంటి ప్రాణా నష్టం జరగలేదని, ఆస్తి నష్టం జరిగిందని, వరదలపై ఎప్పటికప్పుడు స్పందించి అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కొంతమందిని పునర్ నివాసం కోసం ఓనాజిపేట్ గ్రామంలోని హైస్కూల్లో ఏర్పాటు చేశామని, వారికి ఎప్పటికప్పుడు వైద్య కోసం క్యాంపు ఏర్పాటు చేశామని అన్నారు. ఆహారం, నీళ్ల వసతి కల్పించామన్నారు. అలాగే డిచ్పల్లి మండలం బర్దిపూర్ ధర్మారం వాగు పక్కన నివసిస్తున్న ప్రజలకు వరద ముంచేసిందని, వారిని ధర్మారం హైస్కూల్లోకి తరలించామని అన్నారు, వారికి ఆహారం, నీళ్లు బట్టలు వైద్య సదుపాయాలు కల్పించామని అన్నారు. అదేవిధంగా బోర్గం బ్రిడ్జికి అనుకొని ఉన్న వాగులు ప్రక్కన ఉన్న పాంగ్ర ప్రజలను ఒక ఫంక్షన్ హాల్ లో నివాసం ఏర్పాటు చేశామని అన్నారు. వీరికి ఆహార సదుపాయాలు కల్పించామని, నిత్యవసరాలు, వైద్య సదుపాయం కల్పించామని అన్నారు. కొంతమంది ఇల్లు పాక్షికంగా దెబ్బ తిన్నాయని అన్నారు. త్వరలో అధికారులు విచారణ చేపట్టి నివేదిక ఇచ్చిన తర్వాత వారికి అన్ని విధాలు ఆదుకుంటామని అన్నారు. గత రెండు రోజుల్లోగా కురిసిన వర్షం వల్ల జరిగే నష్టం విషయంపై నివేదికలు తెప్పించుకుంటున్నామని, వారిని ప్రజా ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో ఐ సి డి ఎం ఎస్ చైర్మన్ మునిపల్లి సాయి రెడ్డి, డిచ్పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొలసాని శ్రీనివాస్, డిచ్పల్లి సొసైటీ చైర్మన్ రామచందర్ గౌడ్, ఏఎంసి డైరెక్టర్ బాగా రెడ్డి, నరేందర్, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ యువకుడికి రోడ్డు ప్రమాదం.. తీవ్ర గాయాలు...




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం,సాటాపూర్ గేటు వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బోధన్‌కు చెందిన షేక్ అన్సార్ అనే యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. డివైడర్‌ను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. బోధన్ నుంచి నిజామాబాద్ వైపు వెళ్తున్న అన్సార్, సాటాపూర్ గేటు వద్ద బైక్‌పై నియంత్రణ కోల్పోయి డివైడర్‌ను బలంగా ఢీకొట్టాడు. దీంతో బైక్ నెంబరు టిఎస్ 16ఈఎ 7720 పైనుంచి కిందపడటంతో అతడి తల, ముఖం,చేతులకు తీవ్ర గాయాలై తీవ్ర రక్తస్రావం అయింది. వెంటనే అప్రమత్తమైన స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అంబులెన్స్ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన అన్సార్‌ను నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ముత్యాల రమ తెలిపారు.

# బాలత్రిపుర సుందరి దేవి ఆలయ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని మంగళ్పహాడ్ గ్రామంలో గల బాలత్రిపుర సుందరి దేవి ఆలయానికి కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఎన్నికను గ్రామస్తుల సమక్షంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడిగా బిల్లా రామ్మోహన్‌ను ఎన్నుకోగా, అధ్యక్షుడుగా ఎన్.గోవర్ధన్ గుప్తా,ఉపాధ్యక్షులుగా సురేష్, నాగేష్ గౌడ్ లను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా సుప్పాల భూషణ్, కోశాధికారిగా జక్కలీ ప్రవీణ్, కార్యదర్శిగా గవ్వల అశోక్ లు ఎన్నికయ్యారు. అలాగే నరేందర్,గణేష్, లక్ష్మణ్, లచ్చరెడ్డి, సాయిలు, గంగాధర్, రాములు,లింగం లను సలహాదారులుగా నియమించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు బిల్లా రామ్మోహన్ మాట్లాడుతూ...ఆలయ అభివృద్ధికి నూతన కమిటీ సభ్యులు కృషి చేయాలని కోరారు. ఈ ఎన్నికలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాలలో సింగరేణి పై చర్చించాలి

## ఎస్సిఈయు(సిఐటియు) బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ వెంకటస్వామి, అల్లి రాజేందర్ లు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు శనివారం నుండి ప్రారంభమవుతున్న గా ఈ సమావేశాలలో సింగరేణిపై చర్చించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏరియాలోని కేకే 5 గనిలో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ద్వార సమావేశంలో వారు మాట్లాడుతూ, అసెంబ్లీ సమావేశాల్లో సింగరేణి సంస్థ అభివృద్ధికి, సింగరేణి భవిష్యత్తు పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో పాటు సింగరేణికి రావాల్సిన విద్యుత్ బకాయిలు, వాటి విడుదలపై ప్రతిపక్ష, కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు ప్రత్యేక చొరవ తీసుకొని, చర్చించాలని కోరారు. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వమే సింగరేణి నుండి తమకు రావాల్సిన 51శాతం డివిడెండ్ లో కొద్ది మేర తగ్గించుకోని సింగరేణి ఆర్థికంగా బలోపేతం చేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో కార్మికులకు వచ్చిన వాగ్దానాలు మేరకు కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలైన సొంతింటి కల, మారుపేర్ల సమస్యలకు ఈ సమావేశాలలో పరిష్కారం చూపాలని, మెడికల్ బోర్డును ప్రతీ నెల జరపాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల లోపు సింగరేణి కార్మికుల లాభాల వాటా 35శాతం ప్రకటించి, చెల్లించాలని, లేని పక్షంలో స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రభుత్వానికి భంగపాటు తప్పదన్నారు. అదేవిధంగా కొద్ది రోజులుగా ఆందోళనలు చేస్తున్న సింగరేణి అధికారులకు రావాల్సిన పిఆర్పీ చెల్లించేలా యాజమాన్యానికి ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. సెప్టెంబర్ లో ఇవ్వాల్సిన యాక్టింగ్ పదోన్నతులపై




ఇప్పటి వరకు గనుల పైన ప్యానలిస్టు వేయకపోవడం సరైనది కాదని, ఆలస్యంగా పదోన్నతులు ఇవ్వడం వలన వారికి వేతనాలలో ఆర్థికంగా నష్టం కలుగుతున్నదన్నారు. సింగరేణిలో గెలిచిన సంఘాల నాయకులు పదోన్నతులు ఇచ్చినప్పుడు మేమే ఇప్పించామని అంటారని, రానప్పుడు మాత్రం స్పందించరని ఎద్దేవా చేశారు. గుర్తింపు సంఘంగా గెలిచిన తర్వాత బాట బూట్లు ఇప్పిస్తామని చెప్పిన నాయకులు ఇప్పుడు సాక్సులు ఇవ్వకున్నా పట్టించుకోవడంలేదని, అసలు ఆ నాయకులే కనిపించడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గని పిట్ కార్యదర్శి సంకె వెంకటేష్, నాయకులు బాసబోయిన కుమార్, ఆదర్శ్, దొండ నవీన్, వేణుగోపాల్ సుబేష్, విద్యాసాగర్ లు పాల్గొన్నారు.

# గిరిరాజ్ కాలేజీలో నేషనల్ స్పోర్ట్స్ డే

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్




నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిరాజ్ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి. బాలమణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ డాక్టర్ పి. రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ క్రీడా దినోత్సవం విశిష్టతను వివరించారు. హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్చంద్ పుట్టినరోజు సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటున్నామని, హాకీ క్రీడారంగంలో మేజర్ ధ్యాన్చంద్ తనదైన శైలిలో ప్రపంచ దేశాల్లోనే ముద్ర వేసుకున్నారని గుర్తు చేశారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఈ తరం క్రీడాకారులు ఎంచుకున్న క్రీడారంగంలో ప్రత్యేక గుర్తింపు దిశగా రాణించాలని ఆకాంక్షించారు. ముందుగా ఆయన ధ్యాన్చంద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఇందులో భాగంగా జాతీయస్థాయిలో రాణించిన గిరిరాజ్ కళాశాల విద్యార్థులను సన్మానించారు. అనంతరం విద్యార్థులు, సిబ్బంది అంతా కలిసి క్రీడా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. రంగరత్నం, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముంపు గ్రామలల్లో ఎన్‌డిఆర్‌ఎఫ్,ఎస్‌డిఆర్‌ఎఫ్ సేవలు...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

శ్రీరాం సాగర్ బ్యాక్ వాటర్ ఉధృతి పెరగటంతో బోధన్ మండలంలోని హంగర్గ గ్రామాన్ని రెవెన్యూ అధికారులు ఖాళీ చేయిస్తున్నారు. జాతీయ విపత్తు బృందాల సహకారం తో మూడు వందల మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. తహసీల్దార్ విట్టల్ గ్రామం వద్దే ఉండి పరిస్థితిని పర్యవేక్షస్తున్నారు. జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణ రెడ్డి, సబ్ కలెక్టర్ వికాస్ మహాతో హంగర్గ,సాలురా మండలం ముంపు ప్రాంతాలకు వచ్చి పరిస్థితిని సమీక్షించారు. నీటి ఉధృతి పెరగటంతో గ్రామ స్తులను సురక్షిత ప్రాంతాలకు తరలించిండానికి ఏర్పాట్లు చేశారు. జాతీయ విపత్తు సహాయక బృందాల సహకారంతో తహసీల్దార్ శశి భూషణ్, రూరల్ సీఐ విజయ్ బాబు, రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి లు సురక్షిత ప్రాంతాలకు ప్రజలను తర లించారు. మంధర్నా, హుంస,కాజాపూర్ నుండి సుమారు వెయ్యి మంది గ్రామస్తులను సాలుర మండల కేంద్రంలో గల పునరావాస కేంద్రాలకు తరలించారు.

# ఇందూరు హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ మ్యాచ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్




ఇందూరు హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్నేహపూర్వక మ్యాచులు నిర్వహించారు. అసోసియేషన్ బాధ్యులు స్వామి కుమార్, గంగాధర్ ఆధ్వర్యంలో సీనియర్ క్రీడాకారులంతా కలిసి నాలుగు జట్లుగా విభజించే ఫ్రెండ్లీ మ్యాచ్లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా యువజన క్రీడల ఇంచార్జ్ అధికారి బి. పవన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని మ్యాచ్లు ప్రారంభించారు. హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకోవడం పట్ల అందరినీ అభినందిస్తూ జాతీయ క్రీడా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రత్యేక దినోత్సవం సందర్భంగా సీనియర్ క్రీడాకారులంతా కలిసి ఈ విధంగా టోర్నమెంట్ నిర్వహించుకోవడం అభినందనీయం అన్నారు. తమకు ఉన్న అనుభవాన్ని భావితరాలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కపిల్ కృష్ణ, శ్రీకాంత్, సుధీర్, నర్సింగ్, హరీష్, యోగేష్, శ్రీకాంత్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరణ

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలో స్థానిక సంస్థల, గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి,వార్డుల వారీగా పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితాపై అభ్యంత రాలను స్వీకరించడానికి ఈరోజు మధ్యాహ్నం 12గంటలకు ఒక సమావేశం నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో,మండలంలోని మొత్తం 17గ్రామ పంచాయతీలలోని పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితాను ఆగష్టు 28న విడుదల చేశారు. ఈ జాబితాలను సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయాలు,మండల ప్రజా పరిషత్కార్యాలయంలో ప్రజల పరిశీలన కోసం ప్రదర్శించారు. ఈనేపథ్యంలో,ఈ జాబితాపై ఏవైనా అభ్యంతరాలు లేదా సూచనలు ఉంటే వాటిని ఈరోజు జరిగే సమావేశంలో తెలియ జేయాలని ఎంపీడీఓ కోరారు. ఈ సమావేశానికి మండలస్థాయి రాజకీయ పార్టీల అధ్యక్షులు, ప్రతినిధులు హాజరై, తమ అభ్యంత రాలను లేదా సూచనలను సమర్పించవచ్చని తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత, పోలింగ్ స్టేషన్ల తుది జాబితాను ఖరారు చేయనున్నారు.

# భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ అయినా అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం మహిళా భక్తులచే కుంకుమ పూజ మహోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని వంద ఫీట్ల రోడ్డు వద్ద గల అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్ కార్యాలయ ఆవరణలో కొలువైన గణనాధుని మండపంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి, పూజా కార్యక్రమంలో పాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో కోలాటం ఆడుతూ





గణనాధుని కొలిచారు. ఈ సందర్భంగా అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ చైర్మన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి లు మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు వినాయక చవితి పండుగ అద్దం పడుతుందని, అన్ని వర్గాల ప్రజలు ప్రేమానురాగాలతో కలిసి జరుపుకునే పండుగ వినాయక చవితి అని తెలిపారు. అనంతరం మహిళా మణులతో సుమారు 3000 మందికి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు సూరినేని కిషన్, కాసర్ల సదానందం, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ఉద్యోగుల పాలిట శాపంగా సిపిఎస్

**బేషరతుగా ఓపిఎస్ ను పునరుద్ధరించాలి**

**టీజీఈజెఏసి జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
ప్రభుత్వ ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సిపిఎస్ ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమూలంగా రద్దుచేసి, పాత పెన్షన్ విధానం (ఓపిఎస్)ను బేషరతుగా పునరుద్ధరించాలని జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల జేఏసీ(టిజిఈజెఏసి) చైర్మన్ గడియారం శ్రీహరి డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న నిర్వహించ తలపెట్టిన సిపిఎస్ విద్రోహ దినం కార్యక్రమ కార్యాచరణ పై శుక్రవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిజిఈజెఏసి చైర్మన్ గడియారం శ్రీహరి మాట్లాడుతూ, టిజిఈజెఏసి రాష్ట్ర కమిటీ పిలుపు సెప్టెంబర్ 1న జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులందరూ నస్పూర్ లో గల సమీకృత కార్యాలయ సముదాయంలో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి, సిపిఎస్ రద్దు కొరకు నిరసన చేపట్టాలని పిలుపునిచ్చారు. జిల్లాలో గల సిపిఎస్ ఉద్యోగులు ఈ కార్యక్రమానికి భారీగా తరలివచ్చి, నిరసన కార్యక్రమంలో పాల్గొని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలిగించాలన్నారు. సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించే వరకు పోరాటం



ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీజిఈజేఏసీ జిల్లా కో చైర్మన్లు పొన్న మల్లయ్య, శ్రీపతి బాబు, ధరణికోట వేణుగోపాల్, పోడేటి సంజీవ్, ఏ రమేష్, బి వెంకటేశ్వర్లు, పి సత్తయ్య, ఆర్ రవి, బి సుమిత్, డిప్యూటీ చైర్మన్ భూముల రామ్మోహన్, వైస్ చైర్మన్లు ఎస్ గంగాధర్, జయకృష్ణ, రాజ వేణు, బి రవీందర్, బి శ్రావణ్ కుమార్, మోహ్సిన్ అహ్మద్, పబ్లిసిటీ కార్యదర్శి జాడి రాంకుమార్, కార్యదర్శి టి తిరుపతి, టీఎన్జీవో నాయకులు కుమార్, నరేందర్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# క్రీడలు దేశ ఖ్యాతిని పెంపొందిస్తాయి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

మహబూబాబాద్ జిల్లా న్యూస్: క్రీడలు దేశ ఖ్యాతిని పెంపొందించి, ఖండాంతరాల వరకు అఖండ కీర్తిని ఇనుమడింజేస్తాయని వర్సటైల్ హై స్కూల్ ప్రిన్సిపాల్ ఎండి ఖాలిద్ పాషా అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని వర్సటైల్ స్కూల్ నందు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ 120వ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు . ఆయన మాట్లాడుతూ చదువులతోపాటు, విద్యార్థులు తమ క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. క్రీడల పై విద్యార్థుల దృష్టిసారించి తమ ప్రతిభను చాటుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పీఈటీ వినోద్ కుమార్, విద్యార్థులు ఉన్నారు

# ఉపాధి కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయ మార్గం చూపించాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో ఇటీవల వంద ఫీట్ల రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని, ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు అభినందనీయమని, కానీ ఈ రోడ్డు వెడల్పుతో ఉపాధి కోల్పోతున్న చిరు వ్యాపారులకు ఉపాధి మార్గం చూపించాలని రైతు కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు కోరారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని ఎస్జికేఎస్ కార్యాలయ ఆవరణంలో రైతు, కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆద్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, గతంలో రోడ్డు వెడల్పులో చిరు వ్యాపారులు ఉపాధి కోల్పోవడం జరిగిందని, దానికి సంబంధించి వారికి ప్రత్యామ్నాయ ఉపాధి చూపిస్తామని హామీ ఇచ్చిన అధికారులు, ప్రజాప్రతినిధులు దానిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. రోడ్డు వెడల్పుతో ఉపాధి కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయం చూపించిన తర్వాతే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 2018లో సింగరేణి యాజమాన్యం 165 వ్యాపార సముదాయాలను, క్వార్టర్ లను రెవెన్యూ శాఖకు అప్పగించిందని, వివిధ కారణాలతో రెవెన్యూ శాఖ వాటిని మున్సిపాలిటీకి ఇంకా అందజేయ లేదని, వెంటనే రెవెన్యూ శాఖ వాటిని మున్సిపాలిటీకి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు కార్మిక సంఘం ఐక్యవేదిక నాయకులు ఠాకూర్ మణిరాంసింగ్, ఎండి




చాంద్ పాషా, అంబాల మహేందర్, గోగర్ల శంకర్, దుగుట తిరుపతిలు పాల్గొన్నారు.

# 80 వేల పాయింట్ల దిగువకు సెన్సెక్స్

**ముంబై :** ఈ వారం చివరి ట్రేడింగ్ రోజు శుక్రవారం కూడా మార్కెట్లు నష్టాలను చవిచూశాయి. మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 271 పాయింట్లు తగ్గి 79,810 వద్ద ముగిసింది. నిఫ్టీ 74 పాయింట్లు తగ్గి 24,427 వద్ద స్థిరపడింది. 30 సెన్సెక్స్ స్టాక్‌లలో 17 పెరగ్గా, 13 నష్టపోయాయి. ఐటిసి, బిఇఎల్‌తో సహా 6 స్టాక్‌లు 2 శాతం లాభపడ్డాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, రిలయన్స్, ఇన్ఫోసిస్ షేర్లు 3 శాతం వరకు పడిపోయాయి. నిఫ్టీలోని 50 స్టాక్‌లలో 23 పెరిగాయి, 27 నష్టపోయాయి. ఎన్ఎస్ఇలో రియాలిటీ, ఆటో, చమురు, గ్యాస్ సూచీలు అత్యధికంగా పడిపోయాయి. ఎఫ్ఎంసిజి, మీడియా సూచీలు పెరిగాయి.



# గణేష్ నిమజ్జనం కోసం బేబీ పాండ్ ఏర్పాటు

**పరిశీలించిన కార్పొరేటర్ రోజాదేవి రంగారావు..**



**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**
శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లో వినాయక నిమజ్జనం కోసం చిత్తారమ్మ ఆలయం వద్ద ఏర్పాటుచేసిన బేబీ పాండ్ ను జిహెచ్ఎంసి అధికారులు ఏఈ ప్రసన్న తో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ఈ బేబీ పాండులో మూడు అడుగుల వరకు నాలుగు అడుగుల లోపు ఉన్న విగ్రహాలను నిమజ్జనం చేయుటకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసినందున, ప్రజలందరూ దీన్ని వినియోగించుకోవాలని కోరారు...

# విద్యా వ్యవస్థ భ్రష్టు పట్టిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి

**పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
రాష్ట్రంలో విద్యారంగంలో నెలకొన్న పలు సమస్యలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో విద్యావ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిందని జాతీయ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పూరేళ్ల నితీష్ ఆరోపించారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పేద, మధ్య తరగతి విద్యార్థులకు వరంగా ఉండే ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయక పోవడంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. విద్యార్థులకు రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో



ప్రైవేట్ కళాశాలలో విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తూ కళాశాలలు వ్యాపార కేంద్రాలుగా మారుస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని విమర్శించారు. డిగ్రీ పూర్తి అయిన తర్వాత పై చదువులకు వెళ్లాలంటే విద్యార్థులకు ధ్రువపత్రాలను కళాశాలలు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బంది చేస్తున్నార న్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 8300 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను పెండింగ్లో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం మరో ఎన్నికలకు సిద్ధమవుతుందని, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎన్నికల సమయంలోనే విద్యార్థులు గుర్తుకొస్తారని, కానీ అధికారంలోకి వచ్చినాక విద్యార్థులు గుర్తుకు రారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వ ఇకనైనా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ లు అవుతున్న పట్టించుకోకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోజులు గడుపుతున్నారని, వసతి గృహాలకు పక్కా భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో పాఠశాలల నుండి కళాశాలల వరకు విద్యారంగా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్య వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తే రాబోయే రోజుల్లో మరో ఉద్యమానికి శ్రీకారం చూడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఈశ్వర్, అదనాన్, శ్రీకర్, శివ, కార్తీక్ లు పాల్గొన్నారు.

# పెన్షన్ విద్రోహ దినం ధర్నాను విజయవంతం చేయాలి

**టి.జి.ఓ జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా సెప్టెంబర్ 1న నిర్వహించనున్న ధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని టిజీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం టి.జి.ఓ సంఘం అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. టి.జి.ఓ సంఘం జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ నేతృత్వంలో జరిగిన ఈ అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీని పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ నిర్వహించబోయే ధర్నా కార్యక్రమంలో అందరూ గెజిటెడ్ అధికారులు వారి శాఖ ఉద్యోగులతో పాటు తప్పకుండా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి.జి.ఓ.సంఘం కార్యదర్శి సంగం అమృత్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ డాక్టర్ జలగం తిరుపతి రావు, కోశాధికారి దేవీ సింగ్, అర్బన్ ప్రెసిడెంట్ డాక్టర్ దండు స్వామి, ఈ.సీ. మెంబర్ చందర్, కార్యవర్గ సభ్యులు జగదీశ్వర్, డాక్టర్ నాగమోహన్, జయంతి, పావని, లావణ్య, డాక్టర్ రామస్వామి, తదితర టి.జి.ఓ. సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్పిఐ (ఏ)జిల్లా కమిటీ రద్దు

**ఆర్పిఐ(ఏ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగపిండి రమేష్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా(అథావలే) జిల్లా కమిటీని రద్దు చేస్తున్నట్లు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగపిండి రమేష్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. త్వరలోనే నూతన జిల్లా కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. నూతన కమిటీని ఏర్పాటు చేసే వరకు ఎవరు పార్టీ పేరు చెప్పి ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. అలా చేస్తే వారిని పార్టీ నుండి బహిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

# వసతి గృహ విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



ప్రభుత్వ
సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య తెలిపారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల వెనుకబడిన తరగతుల ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాల వసతి గృహాన్ని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పురుషోత్తం నాయక్ తో కలిసి సందర్శించి, వంటశాల, సామాగ్రి నిలువ చేసే ప్రదేశం, భోజనశాల, విద్యార్థులు నిద్రించే గదులను పరిశీలించి, విద్యార్థులతో కలిసి ఉపహారాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణం వారి చేతుల్లోనే ఉందని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని, వాటిని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం జిల్లాలోని భీమిని మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉల్లాస్ కార్యక్రమానికి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, 15 సంవత్సరాల వయస్సు పైబడిన నిరక్షరాస్యులైన వారందరికీ చదువు నేర్పించేందుకు వాలంటరీ టీచర్లు కృషి చేయాలని తెలిపారు. ఇప్పటి వరకు 10వ తరగతి పూర్తి చేయని వారిని తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ లతో చదివి, ఇంటర్మీడియట్ పూర్తి చేసేలాగా ప్రోత్సహించాలని సూచించారు. జిల్లాలో నవభారత సాక్షరత కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని, నిరక్షరాస్యతను పూర్తిగా తగ్గించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని, వయోజనులైన ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగా మోహన్, మండల విద్యాధికారి కృష్ణమూర్తి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఏపి ఎం బ్రహ్మయ్య, రిసోర్స్ పర్సన్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



ప్రజా సంక్షేమంలో భాగంగా చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం కన్నేపల్లి మండల కేంద్రంలో చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజా సంక్షేమంలో భాగంగా చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ప్రభుత్వం వైద్యరంగ బలోపేతం దిశగా చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ ఆసుపత్రులు, సామాజిక, ప్రాథమిక, ఉప ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధుల నియంత్రణ దిశగా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు వైద్య సేవలు అందించడంతో పాటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరుగుతుందని, ప్రత్యేక ఫీవర్ వార్డులు ఏర్పాటు చేసి, జ్వర బాధితులకు వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందని వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు గుత్తేదారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
30-08-2025



# వర్షాల బీభత్సం.. జనజీవనం అతలాకుతలం..



**టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ:**
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాల్లో ప్రజా జీవనాన్ని అతలాకుతలం చేశాయి. వాగులు, వంకలు, చెరువులు, పొంగి పొర్లాడంతో లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. రహదారులు తెగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. అత్యవసర అవసరాలకు ప్రజలు ఇళ్లలోని ఇరుక్కుపోయారు. వరద నీటితో మునిగిపోయిన గ్రామాల్లో ప్రజలు భయాందోళనకు గురవుతుండగా, కొందరు వరదల్లో చిక్కుకొని ప్రాణాల మీద ఆశలు వదులుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారుల సహాయక చర్యలు ప్రశంసనీయమయ్యాయి.

## విస్తృత సహాయ చర్యలు....

బాన్సువాడలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సూచనలతో సహాయ చర్యలు విస్తృతంగా కొనసాగుతున్నాయి. రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి క్షేత్రస్థాయిలో పర్యటించి బాధితులను పరామర్శించారు దగ్గరుండి సహాయ కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ, ప్రజలకు అండగా నిలిచారు.

## ముందుండి నడిపించిన సబ్ కలెక్టర్ కిరణ్ మయి

బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గ లో బాన్స్వాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి సుడిగాలి పర్యటన చేసి సహాయక చర్యలను స్వయంగా సమీక్షించారు. అన్ని శాఖలను సమన్వయం చేస్తూ, బాధితుల కు భరోసా కల్పించారు. ముంపు ప్రాంతాల్లో స్వయంగా తిరుగుతూ సహాయ చర్యలో పాల్గొని ప్రజలకు మనోధైర్యాన్ని కల్పించారు.

## మున్సిపల్ సేవలు బేష్..

బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది ఇతర శాఖల అధికారులు సహాయక చర్యలు చురుకుగా వ్యవహరించారు. వర్షంలో తడుస్తూనే పట్టణమంతా తిరుగుతూ వర్షపు నీరు సక్రమంగా డ్రైనేజీల ద్వారా వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి బాధితులకు భరోసా కల్పించారు.

## పోలీస్ సేవలు ప్రశంసనీయం...

కురుస్తున్న వర్షాల్లో పోలీస్ విభాగం సేవలు విశేషంగా నిలిచాయి. బాన్సువాడ డిఎస్పి విటల్ రెడ్డి, సీఐ అశోక్ పర్యవేక్షణలో పోలీసులు అత్యంత జాగ్రత్తగా సహాయ చర్యల్లో పాల్గొన్నారు. పలుచోట్ల ప్రాణాలకు తెగించి ప్రజలను రక్షించడం ప్రత్యేకంగా నిలిచింది. వాగులు, వంకల వద్దకు ఎవరు వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.

# న్యాయవ్యవస్థలో బీసీలకు జనాభా ప్రాతిపదికన అవకాశాలు కల్పించాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
జనాభా ప్రాతిపదికన న్యాయ వ్యవస్థలో బీసీలకు అవకాశాలు కల్పించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. మీ మేరకు శుక్రవారం కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజుజ్ కు బహిరంగ లేఖను విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, దేశ జనాభాలో 60 శాతం బీసీ జనాభా ఉంటే న్యాయ వ్యవస్థలో బీసీలు కేవలం రెండు శాతమే ఉన్నారని ఇది కాదా బీసీలపై వివక్ష అని ప్రశ్నించారు. 2018 నుండి వివిధ హైకోర్టులలో 604 మందిని న్యాయమూర్తులుగా నియమిస్తే, అందులో 458 మంది అగ్ర కులాలకు చెందినవారు ఉండగా, బీసీలు 72 మంది మాత్రమేనని తెలిపారు. బీసీల జనాభా ప్రతిపాదికన 300 మంది న్యాయమూర్తులుగా ఉండవలసిన స్థానంలో కేవలం రెండు శాతం మాత్రమే ఉన్నారంటే ఇది అన్యాయం కాదా అని ప్రశ్నించారు. ఒకపక్క విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ అలాగే న్యాయవ్యవస్థలో బిసి లకు జనాభా ప్రతిపాదికన అవకాశాలు కల్పించాలని ఉద్యమాలు నడుస్తున్నప్పటికిని, బిసిలకు రావలసిన ప్రజాస్వామ్య బద్ధంగా వాట ఇవ్వకపోవడం బాధాకరమని తెలిపారు. న్యాయవ్యవస్థలో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేసి, బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గజ్జల్లి వెంకన్న, శాఖపూరి భీమ్సేన్, వేముల అశోక్, చెలిమెల అంజయ్య, కీర్తి బిక్షపతి, అంకం సతీష్ లు పాల్గొన్నారు.



# బిజెపి నాయకుల పరామర్శ..



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
వర్షాల కారణంగా ఇబ్బంది పడుతున్నా నసురుల్లాబాద్ మండలం నెమలి గ్రామ ప్రజలను బిజెపి నాయకులు శుక్రవారం పరామర్శించారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండల లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు పాఠశాలకు తరలించిన ప్రజలకు బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఉదయం అల్పాహారం అందించారు. అవసరమైన సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని పంచాయతీ కార్యదర్శికి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# వరద బాధితులకు రైస్ బ్యాగులు పంపిణీ



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండలం సుంకిని గ్రామంలో భారీ వర్షాల వల్ల వరద నీరు ఇళ్లల్లోకి చేరి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ విషయం తెలుసుకున్న బాన్సువాడ బిజెపి నాయకుడు కోనేరు శశాంక్ గ్రామంలో పర్యటించి వరద బాధితులకు రైస్ బ్యాగులు పంపిణీ చేశారు. సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరారు. గ్రామ ప్రజలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు, ఉన్నారు.

# బీర్కూర్ లో రహదారి మూసివేత...



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు బీర్కూర్ లోని గై పీర్ల వాగు రోడ్డుపై ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో బీర్కూర్ శివారులో మంజీరా వారధి మీదుగా మహారాష్ట్ర, కర్ణాటక,తెలంగాణ, రాష్ట్రాలకు వెళ్లే రహదారిని అధికారులు మూసి వేశారు. ఈ వర్షాలకు బీర్కూర్లో శిథిల అవస్థలో ఉన్న ఇండ్లు కూలిపోయాయి. వరి పొలాలు నీట ముంగి చెరువులను కనిపిస్తున్నాయి. వరద బీభత్సం చాలామందికి నష్టాన్ని కలిగించింది.

# కౌసల్య దేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో భాధితులకు చేయూత



**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**
కౌసల్య దేవి ఫౌండేషన్ సహకారంతో బి ఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆశీస్సులతో గత రెండు రోజుల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా బిక్కనూర్ పాత హరిజన వాడలో పెంకుటిల్లులోకి నీరు వచ్చి చేరడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న పెద్ద బచ్చుగారి జ్ఞాన ప్రకాష్ రెడ్డి తన సొంత ఖర్చుతో ప్రతి ఇంటికి, రైన్ ప్రూఫ్ టాపర్లు, పంపిణీ చేశారు.. దీనిలో భాగంగా మాజీ సర్పంచ్ తునికి వేణు,బోండ్ల రామచంద్రం, టెంపుల్ చైర్మన్ అందే మహేందర్ రెడ్డి, బి ఆర్ఎస్ నాయకులు డప్పు రవి, తాటికొండ బాబు, ఎమ్మార్పీఎస్ శంకర్, లక్ష్మణ్, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ఉన్నారు.ప్రజలు బి ఆర్ఎస్ పార్టీకి తోడుగా ఉంటామని సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం కాలనీ వాసులుశాలువాతో సత్కరించారు.

# వర్షానికి కూలిన ఇండ్లను పరిశీలించిన రెవెన్యూ అధికారులు

**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**
బిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇల్లు కూలిపోయాయి. గ్రామానికి చెందిన సిద్ధం వెంకటి, తోపాటు మరికొంతమంది ఇండ్లను పరిశీలించారు. వారికి పురాణాన్నివాస కొరకు స్కూల్లో ఉంచారు. వారికి ఆహారం కూడా అందించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ రాజు, గ్రామపంచాయతీ ఈవో, లక్ష్మి, ఏఎన్ఎం, హేమలత, ఆశ వర్కర్లుతదితరులు ఉన్నారు.





# పొంగిపొర్లుతున్న చెరువుల్లో ప్రమాదకరంగా చేపల వేట....



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు నిండి వాగులు పొంగిపొర్లుతున్నాయి. చెరువులు, వాగులు, ప్రాజెక్టుల వద్దకువెళ్లవద్దని అధికారులు హెచ్చరికలు జారీచేస్తున్నాస్థానికులు పట్టించుకోవడం లేదు.వరద ప్రవాహానికి దూరంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ, స్థానికులు ఆ సూచనలను పట్టించుకోకుండా ప్రాణాలను సైతం పణంగా పెట్టి చేపల వేట కొనసాగిస్తున్నారు. బాన్సువాడ మండలం కోనాపూర్‌లో చెరువు ప్రమాదకర స్థాయికి చేరి అలుగు పారుతోంది. నీటిఉధృతిఅధికంగా ఉన్నప్పటికీహాస్థానికులు అలుగు వద్ద చేపలుపడుతున్నారు.దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.ఇటీవల నస్రుల్లాబాద్ మండలం దుర్కిశివారు కల్వర్టు వద్ద చేపలు పట్టడానికి వెళ్లిన వ్యక్తి మృత్యువాత పడ్డాడు. అధికారులు హెచ్చరిస్తున్నప్పటికీ కొంతమంది పట్టించుకోకుండా చేపలు పడుతున్నారు." ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఘాటుగా హెచ్చరికలు జారీ చేసి ప్రమాదాలు నివారించడానికి అవసరము తగు చర్యలు పకడ్బందీగా చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# నీట మునిగిన పంటలను పరిశీలించిన మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
భారీ వర్షాల దృష్ట్యా బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల పరిధిలోని శ్రీనగర్, శంకోర, రాజ్ పేట, కూనిపూర్ ( వెంకటేశ్వర క్యాంప్ ) గ్రామాల్లో రోడ్లు, కల్వర్టులు, నీట మునిగి ఇసుక మేటలు వేసిన పంట పొలాలను శ్రీనగర్ వద్ద వరద నీటి ఉధృతికి పూర్తిగా నష్టపోయిన నర్సరీని, దెబ్బతిన్న వర్ని - నిజామాబాద్ ప్రధానరహదారినిస్థానికనాయకులు, అధికారులతోకలిసిశుక్రవారం పరిశీలించి బాధితులకు అండగా ఉంటామనితెలియచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, ఉన్నారు.

# చందూరులో పర్యటించిన మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



భారీ వర్షాల దృష్ట్యా బాన్సువాడ నియోజకవర్గం చందూర్ మండల కేంద్రంలో వరద నీరు ఇళ్లల్లోకి చేరిన చందూర్ గ్రామపంచాయతీ 12,13వ వార్డులలో స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించి బాధితులకు అండగా ఉంటామని తెలియచేసిన కాంగ్రెస్ నాయకులు మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బాధిత కుటుంబ సభ్యులు, తదితరులు, ఉన్నారు.

# నష్టపరిహారం చెల్లించి బాధితులను ఆదుకోవాలని కోరుతూ తాసిల్దార్‌కు బారాస వినతి

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండల కేంద్రంలో బారాస పార్టీ ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ శుక్రవారం నాడు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.మండల పరిధిలో ఉన్న గ్రామాలు అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న ఇల్లు, పంట నష్టం, రోడ్లు డ్రైనేజీ కాలువలు రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన పూర్తిచేయాలని బారాస పార్టీ పక్షాన కోరడం జరిగింది. మండలంలోని గ్రామాలలో ఎవరైనా ప్రజలై అకాల వర్షానికి కూలిపోతే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ప్రభుత్వమే కట్టాలి. మండల పరిధిలో ఉన్న గ్రామాల్లో రైతులది ఎవరైనా పంటనష్టంకలుగుతేరాష్ట్ర ప్రభుత్వం ఎకరానికి 25000 వేల రూపాయలు రైతులకు చెల్లించాలి. గ్రామాలలో రోడ్లు,, డ్రైనేజీ అకాల వర్షానికి కొట్టుకపోయినతొందరలో పూర్తి చేయాలని అని మండల బారాస పార్టీ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బారాస పార్టీనాయకులుగుడిసెలనరసింహులు గౌడ్, టేకుర్ల సాయిలు, వెంకట్, గంపల శంకర్, మామిడిభూమయ్య,కనుకుంట్ల శ్రీను కుమార్, పోచయ్య, సాయిలు,తదితరులు,పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
30-08-2025
8

# ప్రజా పాలనతో ప్రజల సంక్షేమానికి కృషి

**పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు గడ్డం వంశీకృష్ణ**



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
ప్రజల సంక్షేమానికి ప్రజా పనతో కృషి చేయడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు గడ్డం వంశీకృష్ణ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల గోదావరి నది తీరంలో వరద నీటి పరిస్థితి, మాతా శిశు ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజా పాలనతో ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఎల్లంపల్లి ప్రాజెక్టు లోనికి 7 లక్షల నుండి 8 లక్షల క్యూసెక్కుల వరద నీరు చేరిందన్నారు. నది తీర ప్రాంతాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికార యంత్రాంగం సమన్వయంతో రక్షణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వరదల కారణంగా ప్రతి సంవత్సరం మాత శిశు ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్న గర్భిణీలు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రతిసారి వారి సంక్షేమం కోసం ఇతర ఆసుపత్రులకు తరలించడం బాధాకరమన్నారు. జిల్లా కేంద్రంలో నిర్మాణం అవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి పూర్తి అయిన తర్వాత మాతా శిశు ఆసుపత్రిని తరలించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మాతా శిశు ఆసుపత్రి నుండి తరలిస్తున్న గర్భిణులు, బాలింతలు, పిల్లలకు వైద్య సేవలు అందించేందుకు ముందుకు వస్తున్న ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో వరద పరిస్థితులపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు స్పందిస్తూ, అవసరమైన ప్రజా రక్షణ చర్యలు చేపడుతున్నారని, ఇందులో భాగంగా ఎయిర్ సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో అవసరమైన నిధులు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో వరద పరిస్థితుల దృష్ట్యా ప్రజల రక్షణ కొరకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎస్ఆర్ఎస్ పి ప్రాజెక్ట్ నుండి 5.50 లక్షల క్యూసెక్కులు, కడెం ప్రాజెక్టు నుండి 50 వేల క్యూసెక్కుల వరద నీటితో పాటు జిల్లాలోని వాగులు, చెరువుల నుండి అదనంగా దాదాపు 2 లక్షల క్యూసెక్కుల నీటిని కలుపుకొని 8 లక్షల క్యూసెక్కుల నీరు ఎల్లంపల్లి ప్రాజెక్టులోనికి ఇన్ ఫ్లో అవుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి నిర్మాణం పూర్తి కావస్తుందని, డిసెంబర్ 31న ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. హాజీపూర్ మండలం గుడిపేటలో నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయన్నారు. జిల్లా కేంద్రంలో నిర్మాణం అవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పిడుగుపాటుకు గురై వైద్య సేవలు పొందుతున్న కోటపల్లి మండలానికి చెందిన రాజమల్లును పరామర్శించి, బాధితుడికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు సూచించారు. బాధితుని కుటుంబాన్ని ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు. అనంతరం నస్పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి గడ్డం వెంకటస్వామి (కాకా) ట్రస్ట్ తరపున ఆసుపత్రికి కుర్చీలను అందజేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అనంతరం జిల్లాలోని జైపూర్ మండలం కిష్టాపూర్, వేలాల గ్రామాలలో వరద నీటి కారణం గా ముంపుకు గురైన పంట పొలాలను పరిశీలించారు. భారీ వర్షాలతో వరద నీటి కారణంగా నీట మునిగిన పంటల వివరాలు, సంబంధిత రైతుల వివరాలతో పూర్తి స్థాయి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. నివేదికలో అర్హులైన రైతుల వివరాలు మాత్రమే ఉండాలని, నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో యూరియా, ఇతర ఎరువులు సమృద్ధిగా ఉన్నాయని, కార్యచరణ ప్రకారం అందించడం జరుగుతుందని, రైతులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు. వేలాల గ్రామ సమీపంలోని గోదావరి నది తీరాన్ని పరిశీలించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసు కోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవినిపల్లి, అంతంపల్లి మధ్యలో ఎడ్ల కంట వాగుపైబ్రిడ్జిని నిర్మించాలి..

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**





**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**
బిక్కనూర్ మండలంలోనిలక్ష్మీదేవి పల్లి గ్రామాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సందర్శించి లక్ష్మీదేవి పల్లి ,గ్రామ రైతులతో కలిసి అకాల వర్షానికి నష్టపోయిన పంటలను పరిశీలించడం జరిగింది లక్ష్మీదేవి పల్లి గ్రామంలో 100 ఎకరాల పంట నష్టం జరిగిందని దానిని పరిశీలించిన రాష్ట్ర కార్యదర్శి రైతులు తిరిగి ఆ భూమిలో పంటలు సాగు చేయాలన్నా దాంట్లో పేరుకుపోయిన ఇసుకరాలను తొలగించాలన్న ఖర్చుతో కూడుకున్న పని అని అన్నారు ప్రభుత్వం వెంటనే ఎకరానికి 20వేల నష్టపరిహారం చెల్లించాలన్నారు. గ్రామ పెద్దలు రైతులతో కలిసి రెండు గ్రామాల మధ్యలో ఉన్న ఎడ్ల కట్ట వాగును సందర్శించి ఈ తెలంగాణ ప్రభుత్వం వెంటనే దీనిపై బ్రిడ్జిని నిర్మించాలన్నారు. రెండు మూడు కోట్లతో నిర్మాణమైన బ్రిడ్జిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి నిర్మాణానికి అధికారులకు ఆదేశాలు ఇవ్వాలన్నారు నర్సింహారావు ప్రతిసారి వర్షాలకు ఈ వాగు ప్రవహించడంతో గ్రామంలో రైతులు కార్మికులు విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు .ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఆయన వెంట పార్టీ రాష్ట్ర నాయకులు డిజి నరసింహారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ ,వెంకట్ రాములుశోభన్ ,జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్, కొత్త నరసింహులు ,అరుణ్ ,గ్రామ వీడిసి అధ్యక్షులు పరమేశ్వర్ రెడ్డి ,గ్రామ పెద్దలు గడ్డం నరేందర్ రెడ్డి, జిల్లాల బాపురెడ్డి ,తిమ్మారెడ్డి ,జిల్లాల లింగారెడ్డి ,కొమ్ముల రవి, బద్దం రాకేష్ పిట్ల రాజశేఖర్ ,కొల్లూరు స్వామి, భూమయ్య,నరేష్ ,రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఓటరు తుది జాబితా స్పష్టంగా ఉండాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య**




**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి తుది ఓటరు జాబితా స్పష్టంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు తో కలిసి పంచాయతీ శాఖ అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో తుది ఓటరు జాబితా రూపకల్పన పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, స్థానిక సంస్థల ముసాయిదా ఓటరు జాబితాపై అందిన అభ్యంతరాలను ఆగస్టు 31న పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆగస్టు 30న మండల స్థాయిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితాలో వార్డు, గ్రామపంచాయతీలలో ఓటర్ల మార్పుపై ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఆగస్టు 30లోగా సమర్పించాలన్నారు. అదే విధంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కొరకు పోలింగ్ కేంద్రాల ఏర్పాటులో భాగంగా ఆగస్టు 30 వరకు ముసాయిదా జాబితా పై అభ్యంతరాలు, దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని, 31న అభ్యంతరాలు, దరఖాస్తులను పరిశీలించి, తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని 16 మండలాలలో గల 306 గ్రామపంచాయతీలలో 2 వేల 680 వార్డులు ఉన్నాయని, 1 లక్ష 85 వేల 643 మంది పురుషులు, 1 లక్ష 91 వేల 11 మంది మహిళలు, 15 మంది ఇతరులు ఉన్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కొరకు ఫేజ్ 1లో 1 వేయి 340 పోలింగ్ కేంద్రాలు, ఫేజ్ 2లో 1 వేయి 340 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ముసాయిదా సిద్ధం చేయడం జరిగిందని, ఏదైనా పోలింగ్ కేంద్రం పరిధిలో 650 మంది ఓటర్ల కంటే అధికంగా ఉన్నట్లయితే సహాయ పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ముసాయిదా ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాలపై వచ్చిన అభ్యంతరాలను, దరఖాస్తులను పరిశీలించి సెప్టెంబర్ 2న తుది జాబితా ప్రచురించడం జరుగుతుందన్నారు. తుది జాబితా రూపకల్పనలో అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో వ్యవహరించి ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన జాబితా రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గిరిజన నిరుద్యోగ యువత కొరకు ఉచిత శిక్షణ

**జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
గ్రామీణ ప్రాంతాల గిరిజన నిరుద్యోగ యువత కొరకు స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో డిడియు - జికెవై పథకం క్రింద ఉచిత శిక్షణ, హాస్టల్ వసతి తో ఉద్యోగ ఇంటర్వ్యూను నిర్వహించడం జరుగుతుందని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. అకౌంట్స్ అసిస్టెంట్ (టాలీ) కొరకు బికాం ఉత్తీర్ణులై ఉండాలని, కంప్యూటర్ హార్డ్ వేర్ అసిస్టెంట్ కొరకు ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలని, ఆటోమొబైల్ 2 వీలర్ సర్వీసింగ్ కొరకు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్, సర్వీస్ కొరకు 10వ తరగతి, ఐటిఐ ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. అభ్యర్థుల వయస్సు 15- 30 సంవత్సరాల మధ్య ఉండాలని, అభ్యర్థులు గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారై ఉండాలన్నారు. అభ్యర్థులకు 105 రోజుల పాటు ఆయా కోర్సులలో శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల గిరిజన అభ్యర్థులు సెప్టెంబర్ 1వ లోగా విద్యార్హతల ధ్రువపత్రాల నిజ ప్రతులతో పాటు ఒక జత నకలు ప్రతి, పాస్పోర్ట్ సైజ్ ఫోటోగ్రాఫ్, ఆధార్ కార్డు, రేషన్ కార్డులతో యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం జలాల్పూర్ గ్రామంలో గల స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.




# ప్రభుత్వ కళాశాలలో ఘనంగా తెలుగు భాష జాతీయ క్రీడా దినోత్సవం

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి రూరల్:-**
పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ క్రీడ దినోత్సవం పురస్కరించుకొని ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ కే శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, గిడుగు వెంకట రామ మూర్తి తెలుగు వాడుక భాష ఉద్యమ పితామహుడని, గ్రాంధిక భాష లో వున్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకు వచ్చి, నిత్య వ్యవహారంలోని భాషలోని వున్న అందాన్ని తెలియ చెప్పిన మహనీయుడిని కొనియాడారు. ఆంధ్రదేశంలో వ్యవహారిక భాషా ఉద్యమానికి మూల పురుషుడు, బహు భాషా శాస్త్ర వేత్త, చరిత్ర కారుడు, సంఘ సంస్కర్త, హేతువాది ఈ గిడుగు వెంకట రామమూర్తి అని తెలిపారు. అదే విధంగా మేజర్ ధ్యాన్ చంద్, హాకీ మాంత్రికుడిగా పేరు గడించారని, ఆయన మొట్ట మొదటి సారిగా బలంపిక్స్ లో గోల్డ్ మెడల్ ని



దేశానికి సాధించి పెట్టాడని తెలిపారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా కళాశాల అద్యాపకులందరూ కలిసి కళాశాల తెలుగు అద్యాపకుడైన జి శ్రీనివాస్ ను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అద్యాపకులు, అధ్యాపకేతరులు, సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడలతో క్రమశిక్షణ, ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసం

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య**



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
క్రీడలతో క్రమశిక్షణ, ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసం పెంపొందుతాయని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య తెలిపారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా క్రీడా యువజన సేవల అధికారి హనుమంత రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనప కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, జాతీయ స్థాయి హాకీ క్రీడాకారుడు, ఒలంపిక్ స్వర్ణ విజేత, హాకీ మాంత్రికుడు గా పేరుపొందిన మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్రీడలతో క్రమశిక్షణ కలబడుతుందని, ఆరోగ్యం పెంపొందుతుందని, వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందన్నారు. యువత క్రీడల వైపు మరింతగా అడుగులు వేయాలని సూచించారు. మేజర్ ధ్యాన్ చంద్ స్ఫూర్తిగా యువత క్రీడలలో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు దుర్గాప్రసాద్, పురుషోత్తమ్ నాయక్, జనార్ధన్, సంతోష్, సత్యనారాయణమూర్తి,కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి రామచందర్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి సుదాకర్, బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊదరి చంద్రమోహన్, ఎస్జిఎఫ్ కార్యదర్శి ఎండి యాకూబ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భిక్కనూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో రీహ బిలిటేషన్, సెంటర్లో వైద్య పరీక్షలు





**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**
బిక్కనూరు మండలంలోని అన్ని గ్రామాల్లో రీహ బిలిటేషన్ సెంటర్లో వైద్య పరీక్షలు డాక్టర్, హేమిమా ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలను పర్యటించి ఆరోగ్య కార్యకర్తలను ఆశా కార్యకర్తలు క్యాంపు పరిశీలించి. క్యాంపుకు వచ్చిన పేషెంట్లకు చూస్తూ రీయాబిటేషన్, సెంటర్లను ఏర్పాటు చేసిన సిద్దేశ్వర నగర్, పాతర్జనవాడ, పెద్ద మల్లారెడ్డి, బాగిర్తి పల్లి, రామేశ్వరపల్లి, గ్రామాల్లోని రియాబిటేషన్ సెంటర్లో ఉన్నవారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగింది. వర్షాల వల్ల అతలాకుతలమైన గ్రామాల్లోని ప్రజలకు ఆరోగ్య శాఖ తరపున అందర్నీ అలర్ట్ చేసి ఆశా కార్యకర్తలందరిని ఇంటింటికి పంపించే అవసరమైన చోట వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు కాచి వడపోసిననీటిని తాగాలనని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, తద్వారా దోమలు పుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వేడి హార పదార్థాలను పొద్దున, రాత్రి వండుకొని తినాలని బయట ఆహార పదార్థాలు తినవద్దని ప్రజలందరికీ వైద్యాధికారులు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమం డాక్టర్, హేమిమా , ఆరోగ్య విస్తరణ అధికారి వెంకట్ రమణ, సతీష్, పెద్ద మల్లారెడ్డి ఏఎన్ఎం, హేమలత, వివిధ గ్రామాల ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ ఈఓ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# రూపాయి రికార్డు స్థాయి పతనం




న్యూఢిల్లీ : అమెరికా సుంకాల ప్రభావంతో భారత కరెన్సీ రూపాయి మొదటిసారిగా ఆల్ టైమ్ కనిష్ట స్థాయి 88 రూపాయలకు పడిపోయింది. శుక్రవారం ట్రేడింగ్ సమయంలో రూపాయి విలువ అమెరికా డాలర్‌తో పోలిస్తే దాదాపు 64 పైసలు తగ్గి, ఇప్పటివరకు కనిష్ట స్థాయి అయిన రూ.88.29కి చేరుకుంది. అయితే మధ్యాహ్నం 2:10 గంటలకు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) డాలర్లను విక్రయించి రూపాయికి కొంత మద్దతు ఇచ్చింది. అది దాదాపు 88.12 వద్ద ట్రేడింగ్ ప్రారంభించింది. భారతదేశంపై అమెరికా సుంకం విధించడం వల్లే రూపాయిలో ఈ పతనం జరిగిందని నిపుణులు అంటున్నారు. ఫిబ్రవరి ప్రారంభంలో డాలర్‌తో రూపాయి మారకం విలువ ఆల్‌టైమ్ కనిష్ట స్థాయి 87.95కి చేరుకుంది. 2025లో ఇప్పటివరకు రూపాయి విలువ 3 శాతం బలహీనపడి ఆసియాలో అత్యంత చెత్త పనితీరు కనబరిచిన కరెన్సీగా మారింది. శుక్రవారం చైనా యువాన్‌తో పోలిస్తే ఇది రికార్డు కనిష్ట స్థాయికి చేరుకుంది. భారత్‌పై అమెరికా భారీ సుంకాలు విధించడం వల్ల ఇండియా ఆర్థిక వృద్ధికి, విదేశీ వాణిజ్యానికి హాని కలిగిస్తాయని నిపుణులు అంటున్నారు. ఈ వారం అమెరికా భారతీయ వస్తువులపై అదనంగా 25 శాతం సుంకాన్ని విధించింది. దీని కారణంగా భారతదేశం మొత్తం 50 శాతం సుంకాన్ని ఎదుర్కొంటోంది.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శనివారం,
30-08-2025

9


# గణేశ్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

- గణేష్ నిమజ్జనం.. మిలాద్ ఉన్ నబి పండుగలు గంగా జమున తహజీబ్‌ను కాపాడుతూ జరుపుకోవాలి
- ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాం
- శోభయాత్ర అనంతరం చెరువుల నీటిలో వదిలే విగ్రహాలను జాగ్రత్తగా వదలాలి
- రాచకొండ సిపి సుదీర్ బాబు పిలుపు





టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి కాజా భాయి

హిందువులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగులలో వినాయక చతుర్ధశి, వినాయక శోభయాత్ర.. అదేవిధంగా ముస్లిం సోదరులు మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా జరుపుకునే మిలాద్-ఉన్-నబి పండుగలు ఒకే రోజు నిర్వహించబడనున్నాయని, అందుకు గాను అనాదిగా సమాజంలో కొనసాగుతున్న మతసామరస్యం తో పాటు గంగ జమున తహజీబ్ ను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని బీబీనగర్ పెద్ద చెరువు, భువనగిరి పెద్ద చెరువు, రాయగిరి లేక్ ల తీర ప్రాంతాలలో ప్రభుత్వ యంత్రాంగం గణేష్ శోభయాత్ర, నిమజ్జనం సందర్భంగా చేపట్టనున్న చర్యలపై ఆయన శుక్రవారం నిమజ్జన ప్రదేశాలను సందర్శించి పోలీస్ అధికారులతో సమీక్షించి, సూచనలు చేశారు. మిలాద్ ఉన్ నబి సందర్భంగా ముస్లింలు భక్తిశ్రద్ధలతో ర్యాలీలు నిర్వహించనున్నారు, అదేవిధంగా హిందువులు భారీ ఎత్తున వినాయక శోభయాత్ర నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా రెండు మతాల పండుగలు ఒకేరోజు నిర్వహించబడునున్న సందర్భంగా ప్రజలందరూ శాంతి సౌభాగ్యాలతో, అదేవిధంగా ముస్లింలు కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతియుతంగా ర్యాలీలు,యాత్రలు



నిర్వహించు కోవాలని, అదేవిధంగా ముస్లిం సోదరులు వారి మసీదులలో భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించుకోవాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు కోరారు. అదేవిధంగా శోభయాత్రలు నిర్వహించే ధరలో పోలీస్ చంతరంగం పటిష్టమైన చర్యలు చేపట్టాలని,అనంతరం విగ్రహాల నిమజ్జనం సందర్భంగా అన్ని చెరువుల వద్ద సంబంధిత అధికారులు, పోలీస్ అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. శాంతి సౌభాగ్యాలను కాపాడడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని సిపి సుధీర్ బాబు పిలుపునిచ్చారు.రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు చేపట్టిన





యాత్రలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా డిసిపి అక్షాన్ష్ యాదవ్, అడిషనల్ డిసిపి లక్ష్మీనారాయణ,యాదాద్రి ట్రాఫిక్ ఏసిపి ప్రభాకర్ రెడ్డి,బీబీనగర్ సిఐ ప్రభాకర్ రెడ్డి, ఎస్సై రమేష్ లతోపాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్‌డిఏ కూటమికి క్రాస్ ఓటింగ్ గుబులు

(మొదటి పేజీ తరువాయి)..



బహిరంగంగా చెప్పలేక రహస్య ఓటింగ్ ద్వారా ఇండియా కూటమికి ఓటు వేసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయని పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆశాభావం వ్యక్తపరిచారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక వంటి సున్నితమైన సమయంలో బిజెపికి వ్యూ హాత్మకంగా నష్టం కలిగే అవకాశం వారి పొలిటి కల్ మిస్ క్యాలిక్యులేషన్ అని ఆయన అభిప్రాయ పడ్డారు. ఈడి,సిబిఐ, ఐటి, వంటి సంస్థల అతి జోక్యంతో ఎన్‌డిఏ కూటమి ఎంపీల లో క్రాస్ ఓటింగ్ క్రిటికల్‌గా మారే అవకాశం పొంచి ఉందని అభిప్రాయపడ్డారు. మోది, షా ద్వయం తమ ఉపరాష్ట్రపతి అభ్యర్థిని జరగ బోయే ఎన్నికల్లో గెలిపించుకోవ డానికి ఈ మూడు సంస్థల జోక్యం బిజేపికి ప్రధాన ఆయుధంగా భావిస్తున్న ఇది వారి వ్యూహంలో భాగం అయినప్పటికీ ఎన్డీఏ కూటమికి చెందిన కొందరు ఎంపీలపై ప్రభావం చూపవచ్చు కానీ మొత్తం పార్లమెంట్ రాజ్యసభ ఎంపీల ఓట్లను నియంత్రించడం సాధ్యం కాకపోవచ్చు అని తెలిపారు. అంతేగాక ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక సమయం సమీపిస్తున్న కొద్ది టిడిపి కూటమి, జె డి యు (నితీష్), శివసేన (షిండే గ్రూప్), లోక్ జనశక్తి పార్టీ (పశుపతి కుమార్ పారిస్ వర్గం) ఎల్‌జెపి వర్గం, తో పాటు చిన్న చిన్న ప్రాదేశిక మిత్రులు ఎన్ డి ఏ కూటమి కి సంబంధించిన మరికొన్ని చిన్నచిన్న పార్టీలకు ప్రమాదాలను సూచించే మూడు బిల్లులు (అరెస్టులు, 30 రోజులలో అధికారం కోల్పోవడం వంటి తీవ్రమైన అంశాలు) వారి వైఖరి లో మార్పులు చోటు చేసుకునే అవకాశం మెండుగా ఉన్నాయని చామల కిరణ్ కుమార్ రెడ్డి జోస్యం చెప్పారు. అంతేగాక ఈ రాజ్యాంగ సంస్థల భయంతో గతంలో బిజెపిలో చేరిన పార్లమెంట్ సభ్యులు ఉపరాష్ట్రపతి అభ్యర్థికి వేయాల్సిన రహస్య ఓటింగ్ లో, ఒకేఒక సేఫ్ మార్గం నోటాకు ఓటు వేయడమా? ఇండియా కూటమి స్వతంత్ర అభ్యర్థి ఓటు వేయడమా అనే పరిస్థితులు ఉత్పనమయ్యే అవకాశం మెండుగా ఉందని ఆయన అన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ మూడు బిల్లులు ఫలితాలను తారుమారు చేస్తూ భారతీయ జనతాపార్టీకి వార్నింగ్ గంటలుగా మారే అవకాశం ఉందని తెలిపారు. అంతేగాక దేశవ్యాప్తంగా ముమ్మరంగా ప్రాచుర్యం పొందుతున్న ఓట్ చోర్ నినాదం,130 వ రాజ్యాంగ సవరణ బిల్లు, ఈ రెండు అంశాలు భారతీయ జనతా పార్టీకి, ఇండియా కూటమికి చెందిన లోకసభ, రాజ్యసభ సభ్యులలో చోటు చేసుకునే పరిణామాలు వారికి బాగా తెలుసుఆని, ఫలితాలు ఒకానొక సమయంలో తారుమారయ్యే అవకాశాలు, కూడా ఉన్నాయని జోష్యం చెప్పారు.ఇది ఇలాఉండగా మహారాష్ట్ర ఇండియా కూటమి నాయకులతో సమావేశమై జరిపిన చర్చలు తృప్తికరంగా ఉన్నాయని, మరో మారు ఇండియా కూటమి ఐక్యత చాటుకున్నామని చామల కిరణ్ కుమార్ రెడ్డి టైమ్స్ అఫ్ వార్త ప్రత్యేక ప్రతినిధితో తెలిపారు. రాబోయే రోజుల్లో భారత దేశ ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ, దేశ భవిష్యత్తు కోసం ఇండియా అలియన్స్ కామన్ అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు అవసరమని ఇండియా కూటమి నేతలందరూ ఏక వాక్యంతో మద్దతు తెలిపినట్లు చామల కిరణ్ కుమార్ రెడ్డి వివరించారు. బీహార్ ఎన్నికలు దేశ రాజకీయాలను మారుస్తాయని ఆయన ధీమా వ్యక్తపరిచారు.

## ఇదా.. ప్రజాపాలన?



హైదరాబాద్ : రాష్ట్రంలో ఇటీవల కురిసిన భా రీ వర్షాల కారణంగా ప్రజల జీవనం స్తంభించిపోయిందని కెటిఆర్ అన్నారు. ఈ వర్షాల వల్ల పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తినష్టం జరిగిందని, ప్రజలు సహాయం కోసం ఎదురు చూస్తున్నారని, కా నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ప్రజల కష్టాలను పట్టించుకోకుండా, విలాసవంతమైన, లాభదాయకమైన ప్రాజెక్టులపై స మీక్షలు నిర్వహిస్తున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. వర్షబీభత్సంపై ఆయన ఎక్స్ వేదికగా స్పం దించారు. రూ.3,50,000 కోట్ల 2036 ఒలింపిక్స్ నిర్వహణ, రూ.1,50,000 కోట్ల మూసీ సుందరీకరణ, రూ. 225 కోట్ల హైదరాబాద్ బీచ్ ప్రాజెక్టుల గురించి చర్చలు జరుపుతున్నారని పేర్కొన్నారు. ప్రజల గోడును గాలికొదిలేసి, డబ్బు సంపాదించే పనులపైనే రేవంత్ అండ్ కో దృష్టి పెట్టిందని దుయ్యబట్టారు.' కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గు లేకుండా వ్యవహరిస్తుందని, ఇది ప్రజా పాలన కాదని ట్వీట్ చేశారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. రాష్ట్రం ప్రతి నెలా రూ.7,000 కోట్ల రుణ వడ్డీ చెల్లిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అయితే, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక ఈ వాదన తప్పు అని తేల్చిందని స్పష్టం చేశారు. వాస్తవానికి, గత నాలుగు నెలల్లో సగటు నెలవారీ వడ్డీ చెల్లింపు కేవలం రూ.2,300 కోట్లు మాత్రమేనని (4 నెలల్లో రూ.9,355 కోట్లు) పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఉద్దేశపూర్వకంగా రాష్ట్ర రుణభారాన్ని ఎక్కువ చేసి చూపిస్తుందని విమర్శించారు. తెలంగాణ ప్రజలను తప్పుదారి పట్టించే ఈ దుష్ప్రచారాన్ని వెంటనే ఆపాలని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలని డిమాండ్ చేశారు.

### ఆటలు పోరాట స్ఫూర్తిని నేర్పిస్తాయి

కష్టాలను అధిగమించి మనకు స్ఫూర్తినిచ్చిన అద్భుతమైన క్రీడాకారులను మనం గౌరవించుకోవాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ధ్యాన్ చంద్ జయంతిని గుర్తు చేసుకుంటూ కెటిఆర్ ట్వీట్ చేశారు. ఆటలు మనకు సహకారం, పోరాట స్ఫూర్తిని నేర్పిస్తాయని అన్నారు. 'మనం కిందపడితే అది ముఖ్యం కాదు, మళ్లీ ఎలా పైకి లేచామన్నదే ముఖ్యం' అని పేర్కొన్నారు.

## టీఎన్జీవోస్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వినాయక నవరాత్రి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-





వినాయక నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని కలెక్టర్ కార్యాలయం రోడ్లో గల టీఎన్జీవో కాలనీలో టీఎన్జీవోస్ హౌసింగ్ సొసైటీ బోర్డ్ శ్రీ సిద్ధి వినాయక గణేష్ మండలి ఆధ్వర్యంలో ఎంతో భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రి మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి పర్యవేక్షణలో తయారు చేసిన ప్రత్యేక మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేసి, పర్యావరణ హితంగా నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. నవరాత్రి వేడుకల్లో భాగంగా నిర్వహించు పూజా కార్యక్రమాల్లో సైతం ప్లాస్టిక్ వాడకుండా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తు న్నారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు, హౌసింగ్ సొసైటీ చైర్మన్ గడియారం శ్రీహరి మాట్లాడుతూ, టీఎన్జీవో ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నామని, త్వరలోనే ఇదే స్థలంలో అందరి సలహాలు మేరకు ఆలయం నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం సైతం ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపి పరిష్కరించాలని కోరారు.

### టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు, టీజిఈజెఏసి జిల్లా చైర్మన్ గడియారం పల్లవి శ్రీహరి ఆధ్వర్యంలో మహా అన్నదానం

టీఎన్జీవో కాలనీ సిద్ధి వినాయక మండపంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు, టీజీఈజేఏసీ చైర్మన్ గడియారం పల్లవి శ్రీహరి దంపతుల ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. టీఎన్జీవో కాలనీ కలెక్టర్ కార్యాలయం రోడ్ లోని శ్రీ సిద్ధి వినాయక మండపంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో ముందుగా సిద్ధి వినాయకునికి ప్రత్యేక పూజలు చేసి, అనంతరం సుమారు 400 మంది భక్తులకు అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు. ఈసందర్భంగా గడియారం శ్రీహరి మాట్లాడుతూ, రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు మంచి జరగాలని, తొందరలోనే ఉద్యోగ ఉపాధ్యాయుల, పెన్షనర్ల అన్ని సమస్యలు పరిష్కారం కావాలని ఆ సిద్ధి వినాయకునికి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, టిఎన్జీవో హౌసింగ్ సొసైటీ కార్యదర్శి హబీబ్ హుస్సేన్, ఉపాధ్యక్షులు మొండయ్య, సభ్యులు నాగేశ్వరరావు, చంద్రశేఖర్ రెడ్డి, సిద్ధి వినాయక కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు గుండేటి యోగేశ్వర్, టీఎన్జీవో జిల్లా కోశాధికారి అనుముల సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కేజియా రాణి తిరుపతి, రాంకుమార్, సంయుక్త కార్యదర్శి సునీత, రవికిరణ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రావణ్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, కార్యదర్శి అజయ్, ప్రశాంత్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షుడు వెంకటేష్, మందమర్రి యూనిట్ అధ్యక్షులు సుమన్ లు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న రోడ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్



భారీ వర్షాల వల్ల భిక్కనూరులో దెబ్బతిన్న రోడ్లను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శుక్రవారం పరిశీలించారు. మండల కేంద్రంలోని దాసమ్మకుంట ద్వారా (గిద్ద) అర్జునవాడ కువెళ్లే బిటి రోడ్లను పరిశీలించారు.పూర్తిగా కోసుకుపోయింది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. అక్కడ ఆయన రోడ్లను పరిశీలించి అధికారులకు ఆదేశించారు. ప్రజలుతాగునీటితో పాటు అన్ని రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలనీ వాసులు తోపాటు, నాయకులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే అధికారులను పిలిచి తక్షణమే పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పనులను ఎప్పటికప్పుడు పంపించాలని ఆదేశించారు. అనంతరం అక్కడి నుంచి దక్షిణ కాశీ సిద్ద రామేశ్వర ఆలయానికి వెళ్లేదెబ్బతిన్న రోడ్డు దగ్గర వెళ్లి పరిశీలించారు. పలువురు రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే తహసిల్దార్ సునీత, ఎంపీడీఓ, రాజ్ కిరణ్ రెడ్డిని పిలిచి వారికి కావాల్సిన సదుపాయాలు ఏర్పాటు చేయాలని వారిని ఆదేశించారు. ఆయన వెంట జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టిపిసిసి, రాష్ట్ర కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి,మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఎమ్మార్వో సునీత, ఎంపీడీఓ, రాజ్ కిరణ్ రెడ్డి, పి ఆర్, ఏ ఈ దుర్గాప్రసాద్, డిప్యూటీ, ఈ,ఈ స్వామి దాస్, గ్రామపంచాయతీ ఈఓ,మహేష్ గౌడ్,తదితరులు ఉన్నారు.



PRINTED, PUBLISHED & OWNED BY MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. APTEL/2007/22828 CELL: 9705506999